మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 65 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | ఆదివారం 2 మార్చి 2025 | వెల : 2-00

# కార్యకర్తల వల్లే విజయం





**మొన్నటి ఎన్నికల్లో కరెక్ట్ గా చేసుంటే పులివెందుల కూడా మనదే అయ్యేది: సీఎం చంద్రబాబు**

**జీడీ నెల్లూరులో టీడీపీ కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం**

**ఇక క్రమం తప్పకుండా కార్యకర్తలను కలుస్తుంటానని వెల్లడి**

**వైసీపీ నేతలకు సాయం చేస్తే పాముకు పాలు పోసినట్టేనని స్పష్టీకరణ**

స్వర్ణసాగరం చిత్తూరు జిల్లా

చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో నేడు పేదల సేవలో కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యకర్తలను చూస్తే తనకు కొండంత ధైర్యం వస్తుందని అన్నారు. గత 8 నెలలుగా పరిపాలనలో నిమగ్నమయ్యానని, అందుకే పార్టీ శ్రేణులతో సమావేశం కాలేకపోయానని వివరణ ఇచ్చారు. మళ్లీ ఇన్నాళ్లకు కుటుంబ సమానులైన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. "30 ఏళ్ల తర్వాత జీడీ నెల్లూరు కోటపై టీడీపీ జెండా ఎగురవేశాం. పార్టీ విజయం కోసం కార్యకర్తలు ప్రాణం పెట్టి పనిచేశారు. మీకు నేను పూర్తిగా సహకరిస్తా. ఈ నియోజకవర్గం పార్టీకి కంచుకోటగా మార్చాలి. తంబళ్లపల్లి, పుంగనూరులో కొంచెం గురి తప్పాం తప్ప జిల్లా అంతటా టీడీపీ జెండా ఎగిరింది. వై నాట్ 175, వై నాట్ కుప్పం అన్నవాళ్లు ఇప్పుడు ఏమయ్యారు.? మొన్నటి ఎన్నికల్లో సరిగా చేసుకుని ఉంటే పులివెందులలోనూ మనమే గెలిచేవాళ్లం. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొన్నాం. ఈసారి మనం పకడ్బందీగా వ్యవహరించడంతో ఉమ్మడి జిల్లాలో 12 స్థానాలు గెలిచాం. మిమ్మల్ని, నన్ను ఎన్ని ఇబ్బందుల పెట్టినా ప్రాణాలు పోయినా పర్వాలేదు గానీ, - మిగతా 3లో



# ఆశాలకు వరం

- రిటైర్మెంట్ తర్వాత రూ.1.5 లక్షల గ్రాట్యుటీ
- 42,752 మందికి నేరుగా ప్రయోజనం
- పదవీవిరమణ వయసు 62 ఏళ్లకు పెంపు
- ప్రసూతి సెలవుల కాలంలో వేతనాలూ..
- మరో ఎన్నికల హామీ అమలుకు శ్రీకారం
- ఆరోగ్యశాఖపై సమీక్షలో సీఎం కీలక నిర్ణయం
- మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం: మంత్రి సత్యకుమార్



## స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి

- భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయి
- ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోంది
- 'ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరిశీలిస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

# దేశంలోనే ఏపీ పోలీసులు టాప్

**నేర రహిత సమాజస్థాపన కోసం కృషి**

**నిజాయితీగా విధులు నిర్వర్తించాలి**

**శిక్షణ పొందిన 394 ఎస్సైల్లో 97 మంది మహిళలు ఉండటం గర్వకారణం**

**6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలు త్వరలో భర్తీ**

**శిక్షణలో ప్రతిభ చూపిన వారికి పతకాలు, ట్రోఫీలు అందజేత**

**అనంతపురంలో ఘనంగా ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌లో హోం మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**



స్వర్ణసాగరం అనంతపురం

పోలీసు ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదు. పోలీస్ శాఖలో భాద్యత కలిగిన సబ్ ఇన్‌స్పెక్టర్లుగా మీరు ప్రవేశిస్తున్నారు. నిజాయితీ, నిష్పక్షపాతం, బాధితులపట్ల సానుభూతి, విధిపట్ల నిబద్ధత. గౌరవప్రదమైన ఈ ఉద్యోగంలో మీరు సమాజాన్ని సుస్థిరంగా ఉంచి శాంతిభద్రతలు కాపాడే కీలక బాధ్యతలు కలిగి ఉంటారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించి, నేరాలను కట్టుదిట్టంగా అరికట్టడానికి, అలాగే చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడానికి మీరు సమర్ధవంతంగా పనిచేయాల్సిన ఆవశ్యకత వుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, బాధితులకు న్యాయం చేయడం ద్వారానే వారికి భరోసా కలుగుతుంది అని అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 394 ఎస్ఐలను ఉద్దేశించి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న 394 మంది ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం శనివారం ఘనంగా - మిగతా 3లో



# మణిపూర్ సంక్షోభం..

- జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని..
- మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందే
- మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి
- ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
- హోం శాఖ మంత్రి అమిత్ షా



## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు

- ఆ వాహనాలకు ఇంధనం బంద్..!
- కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా.
- పాత వాహనాలపై ఆంక్షలు, స్మోగ్ నిరోధక చర్యలు తప్పనిసరి

# పవన్‌పై నోరు పారేసుకుంటే సహించం



**అలా మాట్లాడినందుకే ఒకరు జైల్లో ఉన్నారు**

**పవన్‌ది మానవత్వం**

**నిజాయితీతో కూడిన ప్రయాణం**

**విమర్శించే హక్కు ఎవరికీ లేదు**

**జనసేన ఆవిర్భావ సభ సన్నాహక సమావేశంలో మంత్రి నాదెండ్ల**

# ‘స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి’



**న్యూఢిల్లీ :** భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా తమ ఉనికిని చాటుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఉద్ఘాటించారు. తన ‘స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి’ ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోందని ఆయన చెప్పారు. ఢిల్లీలో ఎన్ఎక్స్‌టి కాన్‌క్లేవ్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, భారత్ అపరిమిత సృజనల భూమిగా మారుతోందని, అందుబాటులో పరిష్కారాలు కనుగొంటున్నదని, ప్రపంచానికి వాటిని సూచిస్తోందని తెలిపారు. ఈ కాన్‌క్లేవ్‌లోనే ‘న్యూస్ఎక్స్ వరల్డ్’ చానెల్‌ను ఆవిష్కరించడమైంది. ‘ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది. ప్రపంచం అంతటి నుంచి ప్రజలు భారత్‌ను సందర్శించి అవగాహన చేసుకోవాలని వాంఛిస్తున్నారు’ అని మోడీ తెలియజేశారు. దేశం ఇప్పుడు తయారీ కేంద్రంగా, ‘ప్రపంచ కార్ఖానా’గా ఆవిర్భవిస్తోందని ప్రధాని వెల్లడించారు. ‘దశాబ్దాలుగా భారత్‌ను తమ పెరటి విభాగంగా ప్రపంచం పరిగణిస్తుండేది. ఇప్పుడు భారత్ ప్రపంచానికి కొత్త కర్మాగారంగా మారుతోంది. మేము ఇక ఎంత మాత్రం శ్రామికశక్తి కాము, కానీ దానికి బదులు ప్రపంచ శక్తిగా మారుతున్నాం’ అని మోడీ చెప్పారు. భారత పెరుగుతున్న రక్షణ ఉత్పత్తులు తమ ఇంజనీరింగ్, సాంకేతిక బలాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నాయని ప్రధాని ఉద్ఘాటించారు. ‘ఎలక్ట్రానిక్స్ నుంచి ఆటోమొబైల్ రంగం వరకు ప్రపంచం భారత స్థాయిని, సత్తాను తిలకించింది. భారత్ ప్రపంచానికి కేవలం ఉత్పత్తులను సమకూరుస్తుండడమే కాకుండా గ్లోబల్ సప్లయి చైన్‌లో విశ్వసనీయ, ఆధారపడదగిన భాగస్వామిగా మారుతోంది’ అని మోడీ చెప్పారు. వివిధ రంగాల్లో భారత నాయకత్వం ఏళ్ల తరబడి కఠిన శ్రమ, వ్యూహాత్మక విధాన నిర్ణయాల ఫలితమని ప్రధాని పేర్కొన్నారు. దేశం సెమీకండక్టర్లను, విమానవాహక నౌకలను తయారు చేస్తున్నదని, ‘మఖానా’, చిరుధాన్యాలు వంటి సూపర్ ఆహారాలను, ఆయుష్ ఉత్పత్తులను, యోగాను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారని మోడీ తెలియజేశారు. భారత్ ప్రపంచానికి సున్నా సిద్ధాంతాన్ని అందజేసిన భూమి అని, అది ఇప్పుడు అపరిమిత సృజనల భూమిగా మారుతోం దని ప్రధాని చెప్పారు. ‘ప్రపంచానికి భద్రమైన, వ్యయనియం( తిత డిజిటల్ చెల్లింపు వ్యవస్థ అవసరమైనప్పుడు భారత్ యుపిఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)ను అభివృద్ధి చేసింది. ఇప్పుడు ఫ్రాన్స్, యుఎఇ, సింగపూర్ వంటి దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల్లో యుపిఐని మిళితం చేసుకుంటున్నాయి’ అని ఆయన తెలిపారు. కొవిడ్ 19 మహమ్మారి సమయంలో భారతీయ వ్యాక్సిన్ ప్రపంచానికి దేశ నాణ్యమైన ఆరోగ్య సేవ పరిష్కారాలను ప్రదర్శించిందని ప్రధాని తెలియజేశారు. ఆరోగ్య సేతు యాప్ ప్రపంచ ప్రయోజనార్థం సార్వత్రిక వనరుగా మారిందని మోడీ చెప్పారు. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మూడవ విడత తిరిగి ఎన్నిక కావడం ప్రజల నమ్మకాన్ని ప్రదర్శించిందని ప్రధాని చెప్పారు. భారత్ నుంచి కొత్త ప్రపంచ వార్తా చానెల్ దేశ విజయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తుందనే ఆశాభావాన్ని మోడీ వ్యక్తం చేశారు.

# విద్యార్థి దశ నుంచే సమాజ సేవ అలవరచుకోండి

## –డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

**స్వర్ణసాగరం–తొట్టంబేడు:** బాలలు విద్యార్థి దశ నుంచే సేవా గుణం అలవరచు కోవాలని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు అన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో శనివారం ఆయన తొట్టంబేడు మండల పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ఎగువ సాంబయ్యపాలెంలో 32 మంది, బోనుపల్లి లో 12మంది, చిట్టత్తూరులో 15మంది, గుండేలిగుంటలో 26 మంది, కాసరంలో 5 మంది, పిల్లమేడులో15 మంది... మొత్తం 105మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ... విద్యార్థి దశలో పదవ తరగతి చాలా కీలకమన్నారు. విద్యార్థి భవిష్యత్తు నిర్ణయించేది ఈ తరగతిలోనే అన్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థులు చదవాల్సిన అవసరం ఉందన్నారు. పదవ తరగగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని ఆయన కోరుకున్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకుని చదవాలన్నారు. ఇక ప్రతి విద్యార్థి బాల్యం నుంచే సామాజిక సేవా గుణం అలవరచుకోవాలన్నారు. అలా చేస్తే ఉత్తమ పౌరులుగా తయారవుతారని ఆయన అభిప్రాయపడ్డారు. తాను కూడా సాధారణ కుటుంబంలో జన్మించానని... అయితే పేదలకు సేవ చేయాలనే ఆశయంతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు కొత్త ప్యాడ్, కొత్త పెన్నుతో పబ్లిక్ పరీక్షలు రాస్తే... వారి కళ్లలో ఆనందం చూడాలని తన కోరిక అని కోటేశ్వరబాబు అన్నారు. ఇప్పటికే శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశానని... ఇక ఏర్పేడు మండలంలో కూడా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందచేయనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి విద్యార్థి ఈ పరీక్ష సామాగ్రిని వినియోగించుకోవాలని కోటేశ్వరబాబు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వి. అరుణ కుమారి, డి. మనోహర్‌రెడ్డి, యస్. నారాయణమ్మ, బి.ముని తిరుపాలయ్య పి. శేషవల్లి, సి. మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# మణిపూర్ సంక్షోభం.. కేంద్రం కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ:** సంక్షోభంలో ఉన్న మణిపూర్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని.. మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇవాళ జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో హోం శాఖ మంత్రి అమిత్ షా సంబంధిత ఆదేశాలను జారీ చేశారు. మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి. ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోండి అని అమిత్ షా మణిపూర్ అధికార యంత్రాంగానికి సూచించారు. మణిపూర్‌లో రాష్ట్రపతి విధింపు తర్వాత.. అక్కడి శాంతి భద్రతలపై జరిగిన తొలి సమీక్షా సమావేశం ఇదే కావడం గమనార్హం. ఈ సమావేశానికి మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ఇతర ఉన్నతాధికారులు, సైన్యం.. పారామిలిటరీ తరపున ప్రతినిధులు హాజరయ్యారు. 2023 మే నుంచి ఈ ఈశాన్య రాష్ట్రంలో తెగల వైరంలో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొనేలా ప్రయత్నాలను కేంద్రం ఇప్పుడు ముమ్మరం చేసింది. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపూర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో.. ఇటీవల ఫిబ్రవరి 13వ తేదీన సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కల్లోల పరిస్థితులను ఆసరాగా చేసుకుని భద్రతా బలగాలకు చెందిన ఆయుధాలను కొందరు ఎత్తుకెళ్లారు. ఈ నేపథ్యంలో.. అక్కడి ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ భల్లా కీలక విజ్ఞప్తి చేశారు. తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్ణీత సమయంలోగా ఆయుధాలను తిరిగి ఇస్తే ఎలాంటి చర్యల ఉండవని.. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# లైంగిక ఆరోపణలన్నీ నిజం కాదు: కేరళ



**కొచ్చి:** మగవారిపై లేనిపోని లైంగిక ఆరోపణలు చేసే మహిళల ఆటలు ఇకపై చెల్లవు. తప్పుడు లైంగిక ఆరోపణలు చేసేందుకు ప్రయత్నించే మహిళలపై కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటివారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హైకోర్టు హెచ్చరించింది. ఫిర్యాదుదారులు చేస్తున్న ఆరోపణ అబద్ధమని తేలితే వారిపై చర్యలు తీసుకోవచ్చని కోర్టు తెలిపింది. మహిళలు దాఖలు చేస్తున్న లైంగిక వేధింపుల ఫిర్యాదులన్నీ నూరు శాతం నిజమైనవి కావని, అందుకే ఇటువంటి ఫిర్యాదులపై వివరణాత్మక దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఇటువంటి తప్పుడు ఫిర్యాదులు స్వీకరించిన సందర్భంలో సంబంధిత అధికారులే కాదు, సదరు కోర్టులు కూడా చిక్కుల్లో పడతాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఒక లైంగిక వేధింపుల కేసులో నిందితుడైన కన్నూర్‌కు చెందిన యువకునికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ, జారీ చేసిన ఉత్తర్వులలో కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ ఎ. బదరుద్దీన్ ఈ విధంగా పేర్కొన్నారు. కొందరు మహిళలు చేసే ఫిర్యాదులు అబద్ధమని తెలిసినా, వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీసు అధికారులు తటపటాయిస్తుంటారని, అటువంటి సందర్భాల్లో పోలీసులు వెనకడుగు వేయాల్సిన అవసరం లేదని కోర్టు పేర్కొంది. అధికారుల నిర్ణయాలు సరైనవైతే కోర్టు వారి ప్రయోజనాలను కాపాడుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. తప్పుడు ఫిర్యాదుల కారణంగా బాధితులకు కలిగే హానిని ఏ విధంగానూ తీర్చలేమని, అందుకే పోలీసులు దర్యాప్తు దశలోనే నిజానిజాలను నిర్ధారించుకోవాలని కేరళ హైకోర్టు సూచించింది.

## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు



**ఢిల్లీ :** నిత్యం తీవ్ర వాయు కాలుష్యంతో కొట్టిమిట్టాడే ఢిల్లీలో కాలుష్య నివారణ చర్యలకు శ్రీకారం చుట్టింది తాజా బీజేపీ ప్రభుత్వం. ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యలను బీజేపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా ఈరోజు (శనివారం) సమీక్ష నిర్వహించారు పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా. ఈ సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది ఢిల్లీ ప్రభుత్వం. పాత వాహనాలపై ఆంక్షలు, స్మోగ్ నిరోధక చర్యలు తప్పనిసరి చేయడంతో పాటు పబ్లిక్ ట్రాన్స్ ఫోర్ట్ కు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించింది. ఢిల్లీలోని అన్ని ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి యాంటీ స్మోగ్ గన్ లను ఏర్పాటు చేయడాన్ని తప్పనిసరి చేయాలని నిర్ణయం తీసుకున్నఆరు. ఢిల్లీలో కొన్ని పెద్ద హోటళ్లు, కొన్ని పెద్ద కార్యాలయం సముదాయాలు, ఢిల్లీ విమానాశ్రయం, పెద్ద నిర్మాణ స్థలాలకు వెంటనే యాంటీ స్మోగ్ ఎక్స్ ని ఇన్ స్టాల్ చేయడాన్ని తప్పనిసరి చేయనున్నారు.

**వాహనాలకు 15 ఏళ్లు దాటితే..**

ఇక 15 ఏళ్లు దాటిన వాహనాలకు ఢిల్లీ బంకుల్లో ఇంధనం నిలిపివేయనున్నారు. 15 ఏళ్ల పైబడిని వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## అసెంబ్లీలో విపక్ష నేత హెూదా మాకు ఇవ్వాలి: సంజయ్ రౌత్



ముంబై: మహారాష్ట్ర శాసనసభలో తమ పార్టీకి విపక్ష నేత హోదా ఇవ్వాలని శివసేన నేత సంజయ్ రౌత్ డిమాండ్ చేసారు. మహారాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 3 నుంచి 26 వరకూ జరుగనున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీలో 10 శాతం సీట్లు లేకున్నా కూడా గతంలో విపక్ష పార్టీలకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లభించిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. 288 మంది సభ్యుల అసెంబ్లీలో విపక్షాల బలం సుమారు 50 వరకూ ఉన్నట్టు ఆయన తెలిపారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న తమ విజ్ఞప్తికి స్పీకర్ ఆమోదం తెలుపుతారని ఆశిస్తున్నట్టు చెప్పారు. మహారాష్ట్ర అసెంబ్లీలో శివసేన (యూబీటీ)కి 20 మంది ఎమ్మెల్యేలు ఉండగా, కాంగ్రెస్‌కు 16 మంది ఎమ్మెల్యేలు, శరద్‌పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీకి 10 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. కాగా, అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాను శివసేన (యూబీటీ) కోరితే, శాసనమండలిలో ప్రతిపక్ష హోదాను తాము కోరనున్నట్టు కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ప్రస్తుతం శాసన మండలిలో శివసేన (యూబీటీ)నేత అంబదాస్ దాన్వే విపక్ష నేతగా ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీగా ఆయన పదవీ కాలం 2024 ఆగస్టుతో ముగిసింది.

మోహన్ భగవత్‌ను ఫాలో అవుతున్నాం...

ప్రయాగ్‌రాజ్‌లో ఇటీవల ముగిసిన మహాకుంభమేళాకు పార్టీ నేతలు దూరంగా ఉండటంపై మీడియా అడిగిన ప్రశ్నకు సంజయ్ రౌత్ స్పందిస్తూ, తాము ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను ఉదాహరణగా తీసుకున్నట్టు చెప్పారు. "మహాకుంభ్‌కు మోహన్ భగవత్ హాజరయినట్టు నేను చూడలేదు. మేము ఆయన కోసం వేచిచూశాం. అయితే ఆర్ఎస్ఎస్ సీనియర్ నేతలెవరూ అక్కడ మాకు కనిపించలేదు" అని సంజయ్ రౌత్ సమాధానమిచ్చారు.

## ఉత్తరాఖండ్: 46 మంది సేఫ్.. నలుగురి మృతి.. ఐదుగురు మిస్సింగ్



**డెహ్రాడూన్:** మంచు చరియలు విరిగిపడిన ఘటనలో నలుగురు కార్మికులు మృతి చెందినట్లు భారత సైన్యం శనివారం ప్రకటించింది. రెండో రోజు సహాయక చర్యల్లో 17 మందిని రక్షించినట్లు.. మిగిలిన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఛమోలి జిల్లాలో శుక్రవారం వేకువజామున బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ క్యాంప్ వద్ద భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 55 మంది బీఆర్‌వో కార్మికులు చిక్కుకుపోగా.. భారత సైన్యం రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. మంచు వర్షంతో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సరే నిన్న 33 మందిని.. ఇవాళ మరో 17 మందిని భారత సైన్యం రక్షించింది. వీళ్లలో తీవ్రంగా గాయపడిన వాళ్లను జోషిమఠ్‌లోని ఆస్పత్రులకు హెలికాప్టర్‌ల ద్వారా తరలించింది. చికిత్స పొందుతూ నలుగురు మృతి చెందినట్లు తెలిపింది. ఇండో–టిబెటన్ సరిహద్దు గ్రామమైన మనాలో.. సైన్యం కదలికల కోసం రోడ్ల నుంచి మంచును తొలగించే పనుల్లో బీఆర్‌వో బృందం తలమునకలైంది. ఈ క్రమంలో.. శుక్రవారం ఉదయం ఒక్కసారిగా మంచు కొండలు విరిగిపడ్డాయి. ఎనిమిది కంటైనర్‌లతో పాటు ఒక షెడ్డులో వాళ్లను మంచు చరియలు కప్పేశాయి. ఒకవైపు వర్షం.. మరోవైపు అడుగుల మేరలో పేరుకుపోయిన మంచులో మరికొన్ని ఏజెన్సీల సాయంతో సైన్యం సహాయక చర్యలు కొనసాగించింది. వీళ్లలో కొందరు ఉత్తరాఖండ్ నుంచి ఉండగా, చాలామంది బీహార్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, జమ్ము కశ్మీర్, ఇతర రాష్ట్రాలకు చెందినవాళ్లు ఉన్నారు. సహాయక చర్యలపై ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామి సమీక్ష జరుపుతున్నారు. ప్రధాని మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తున్నామని అన్నారాయన.

# దేశంలోనే ఏపీ పోలీసులు టాప్

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం హెూం మంత్రి మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించారు. డ్యూటీని నిజాయితీగా, సమర్ధవంతంగా ర్వర్తించడంతోపాటు ప్రజలకు నిష్పక్షపాతంతో కూడిన సేవలను అందించాలి. నూతనంగా ఎస్ఐలుగా శిక్షణ పూర్తిచేసుకున్న వారిలో 97 మంది మహిళలు ఉండటం సంతోషంగా వుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్త సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తన మెరుగైన పనితీరుతో ప్రజలను ఆకట్టుకుంటోంది. దేశంలోనే ఏపీ పోలీసులకు ఒక ప్రత్యేకత ఉంది. నేడు రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా నేర రహిత సమాజ స్థాపన కోసం మన ప్రభుత్వం పని చేస్తుంది. రాష్ట్రం లో ఒక ప్రధాన సమస్య గంజాయి. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. గంజాయి, డ్రగ్స్ పై సదస్సులు పెట్టి ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. ఈ గంజాయి నిర్మూలనకు యాంటి నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి పూర్తిగా గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేయడమే ధ్యేయంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది. కానిస్టేబుల్ నియామక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తాము. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఈరోజు నుండీ పదవీ విరమణ పొందే వరకు ఈ ప్రతిజ్ఞలోని అంశాలను మరువకూడదు. మానవ హక్కులను కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడు మరువకూడదు. చట్టపరంగా పని చేయాలి. పోలీసు సేవలు అవసరమైన వారి పట్ల మరింత సానుభూతితో ఉండాలి. మారుతున్న నేరాలకు అనుగుణంగా మనము అప్ డేట్ అయ్యి వాటిని ఛేదించాలి. ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తతమయ్యాయి. ఈ నేరాలకు కారణాలేవైనా కట్టడి



కోసం ప్రతీ జిల్లాలోను సైబర్ స్టేషన్ ఏర్పాటుకు కషి జరుగుతోంది. మహిళలు, చిన్నారులు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నాము. సైంటిఫిక్ ఎయిడ్స్ లను వినియోగించి కేసుల దర్యాప్తుల్లో నాణ్యతను పెంచి నిందితులకు శిక్షలు పడేలా కషి చేస్తున్నాము. ముఖ్యంగా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండటం, చివరి వరకు నిజాయితీగా, అంకితభావంతో పారదర్శకంగా విధులు నిర్వర్తించడం ప్రతీ పోలీసుకు ముఖ్యం. డ్రోన్ టెక్నాలజీ %-% ఆడియో%-%మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాలలో గంజాయి సాగుతో సహా వివిధ నేరాలపై నిఘా మరియు ట్రాఫిక్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించడానికి డ్రోన్‌లను విస్తతంగా ఉపయోగిస్తున్నారు. అనంతరం శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాలలో రాణించిన, ప్రతిభ కనపరిచిన శిక్షణార్థులకు రాష్ట్ర హెూంశాఖామాత్యుల చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైనింగ్స్ విభాగం ఐజీపీ కె.వి మోహన్ రావు, ఏపీఎస్పీ బెటాలియన్స్ విభాగం ఐజీపీ రాజకుమారి, కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ఎస్పీలు పి. జగదీష్, వి.రత్న, అధకారులు రాధిక, మీనా, తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎమ్మెస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, పిటిసి కోర్స్ డైరెక్టర్ మల్లికార్జున వర్మ పాల్గొన్నారు.

# కార్యకర్తల వల్లే విజయం

-మొదటిపేజీ తరువాయి

వారికి లొంగబోమని పోరాడటంతో 93 శాతం సీట్లు గెలిచాం" అని వివరించారు.

ఆ రోజు టీడీపీని నేనే ఓడించుకున్నా

2004, 2019లో పార్టీని నేనే ఓడించుకున్నా. రాష్ట్రాన్ని బాగు చేయాలని, ప్రజల తలరాతలు మార్చాలని మిమ్మల్ని (కార్యకర్తలను) పట్టించుకోకుండా పని చేశా. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలబెట్టా. 2004లో ఓడిపోయాక అధికారంలోకి రావడానికి 10 ఏళ్లు పట్టింది. మళ్లీ 2014లో చాలా సమస్యలు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లో పార్టీని కాపాడుకోవడం చారిత్రాత్మక అవసరం. కానీ సమైక్య ముసుగులో వైసీపీ విభజన కోరుకుంది. అయినా ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మనల్ని గెలిపించారు.

2014-2019 మధ్య అవిశ్రాంతంగా పనిచేసి 13.5 గ్రోత్‌రేట్ సాధించాం. ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందంటే దానికి కారణం ప్రజలకు మంచి చేయకపోవడం వల్ల కాదు... కార్యకర్తల్లో అసంతృప్తి వల్లే. మీలో అనువణువు పసుపు రక్తం తప్ప మరొకటి ఉండదు. మీతో నేను మాట్లాడకుంటా ఉంటే మీరు కూడా నాపై అసంతృప్తిలో ఉంటారు. అందుకే కార్యకర్తల కోసం సమావేశం ఏర్పాటు చేశాను.

నాకు, కార్యకర్తలకు మధ్య దూరం ఉండదు

మునుపు ఎన్నికలయ్యాక కేడర్ కోసం ఆలోచించలేకపోయాం. కానీ ఈసారి కార్యకర్తలకు, నాకు గ్యాప్ ఉండదు. పర్యటనకు వెళ్లిన ప్రతిచోటా కార్యకర్తలు, నేతలతో సమావేశమవుతా. ప్రభుత్వంలో ఉన్న మనం ప్రజల కోసం ఏం చేస్తున్నామో చెప్పడానికి కూడా సోషల్ మీడియా ఒక ఆయుధం...ప్రజలకు సమాచారం త్వరగా చేరవేయడంలో కీలకంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి.




**వారికి మేలు చేస్తే పాముకు పాలు పోసినట్టే**

వైసీపీ నేతలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపకారం చేసే పరిస్థితి ఉండకూడదు. ఈ విషయం నేతలకు నేరుగా, గట్టిగా చెబుతున్నా. వైసీపీకి ఉపకారం చేస్తే పాముకు పాలు పోసినట్లే. శ్రేణులు కూడా ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు కాకుండా నాయకత్వం కింద పనిచేయాలి. ఎమ్మెల్యేలు, ఎంపీలు వన్ టైంగా చూసుకోవద్దు. మీరు రాజకీయాల్లో ఉన్నన్నాళ్లు ప్రజాప్రతినిధులుగా ఉండాలి. కార్యకర్తలకు మీరు అండగా ఉండాలి, అందుబాటులో ఉండాలి నాకు ఎన్ని పనులున్నా ఎక్కడికెళ్లినా కార్యకర్తలను కలవడం బాధ్యతగా పెట్టుకుంటా. మొన్నటి ఎన్నికల్లో నా మిత్రులను కూడా పక్కనబెట్టా. అవసరమైతే మీతో కలిసి టీ తాగుతా, భోజనం చేస్తానని చెప్పాగానీ పార్టీని త్యాగం చేయనని నా మిత్రులకు స్పష్టంగా చెప్పాను" అని చంద్రబాబు వివరించారు.

# ఆశాలకు వరం



**అమరావతి స్వర్ణసాగరం**

ఆశా వర్కర్లకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. వారు ఎప్పటినుంచో కోరుతున్న ప్రయోజనాల అమలుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఆశా వర్కర్లకు గ్రాట్యుటీని అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. గ్రాట్యుటీ చెల్లింపు ఏ విధంగా ఉండాలనేదానిపై నిర్ణయం తీసుకోవడానికి ముందుగా వివిధ రాష్ట్రాల్లోని ఆశా వర్కర్లకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని సూచించారు. 30 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ప్రతివారూ గ్రాట్యుటీకీ అర్హులవుతారు. వారికి రిటైర్మెంట్ తర్వాత రూ.1.50 లక్షలకు వరకూ లబ్ధి చేకూరుతుంది. అలాగే, ఆశా వర్కర్ల పదవీవిరమణ వయసును 62 ఏళ్లకు పెంచారు. ఈ వరుస నిర్ణయాలతో గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే 37,017 మందికి, పట్టణ ప్రాంతంలో పని చేసే 5735 మందికి లబ్ధి చేకూరనుంది. ఆరోగ్యశాఖపై శనివారం జరిగిన సమీక్షలో భాగంగా చంద్రబాబు ఈ ఆదేశాలు జారీచేశారు. దీంతో ఎన్నికల ముందు ఆశాలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చినట్టయింది. పైగా, దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆశా కార్యకర్తలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవనుంది. నిజానికి, గ్రాట్యూటీ అమలు చేయాలని ఆశాలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఆశా వర్కర్లకు గతంలో ప్రసూతి సెలవుల సమయంలో వేతన చెల్లింపు ఉండేది కాదు. ప్రసూతి సెలవులను పని దినాలుగా పరిగణనలోకి తీసుకుని వేతనం చెల్లించాలని అధికారులకు సమావేశంలో సీఎం ఆదేశాలు జారీచేశారు. ఆశాలకు అండగా... ఆశాల పట్ల సీఎం చంద్రబాబు తొలినుంచీ సానుకూలంగానే స్పందిస్తున్నారు. ఆశాలు అందిస్తున్న సేవలను మెరుగుపరచడం కోసం 2018లో ఆయన హయాంలోనే స్మార్ట్ ఫోన్‌లను అందించారు. ఎఎన్ఎంల నియామకంలో అర్హతను బట్టి ఆశా వర్కర్లకు అప్పట్లో అవకాశం ఇచ్చారు. రేషన్ కార్డు అందించారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత వైద్యం పొందే అవకాశం కల్పించారు. ఉద్యోగ విరమణ వయస్సును అప్పట్లో 60 ఏళ్లకు పెంచిన ఆయన.. తిరిగి ఇప్పుడు దానిని 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం విశేషం. ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్య పెన్షన్ పొందేందుకు ఆశాలకు అర్హత కల్పించారు. నెలకు రూ.10 వేలు చొప్పున జీతం చెల్లిస్తున్నారు. వీరికి ఉత్తరప్రదేశ్‌లో రూ.750, హిమాచల్‌ప్రదేశ్‌లో రూ.2 వేలు, రాజస్థాన్‌లో రూ.2,700, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలో రూ.మూడు వేలు, హరియాణా, కర్ణాటకలో రూ.4 వేలు, కేరళలో రూ.5 వేలు, తెలంగాణలో రూ.7,500 చొప్పున ఇస్తున్నారు. కాగా, ఆశా వర్కర్ల పదవీవిరమణ వయసును పెంచుతూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ హర్షించారు. ఈ నిర్ణయం ఆరోగ్య రంగంపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఆశా వర్కర్లకు గ్రాట్యూటీని అందిస్తున్న తొలి రాష్ట్రంగా ఆంధ్రా నిలవనున్నదని తెలిపారు.

## పవన్‌పై నోరు పారేసుకుంటే సహించం

-మొదటిపేజీ తరువాయి

**కలెక్టరేట్(కాకినాడ), స్వర్ణసాగరం**

నోరుంది కదా అని తమ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, అలా మాట్లాడినందుకే ఒక వ్యక్తి జైల్లో ఉన్నారని జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడలో జనసేన ఆవిర్భావ సభ ఈనెల 14న నిర్వహించనున్నారు. సభా వేదిక ఏర్పాటుకు శనివారం అక్కడ భూమి పూజ చేశారు. అంతకుముందు కాకినాడ కుళాయిచెరువు కళాక్షేత్రంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ సన్నాహక సమావేశంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ 100శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిచిన తర్వాత నిర్వహిస్తున్న మొదటి సభ కావడంతో యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉందని, దీన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభ నిర్వహణకు 14 కమిటీలు వేశామని, ఒకరితో ఒకరు సమన్వయం చేసుకోవాలని సూచించారు. పవన్‌కల్యాణ్ ప్రజాదరణను ఓర్చుకోలేక ఆయన్ను దూషించడం కొందరికి ఫ్యాషన్ అయిపోయిందని, ఇప్పుడు ఎమ్మెల్సీగా వ్యవహరిస్తున్న వ్యక్తి కూడా ఎలా వ్యవహరిస్తున్నారో చూస్తున్నామని పరోక్షంగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అతడికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. 2014లో జనసేన స్థాపించినప్పటి నుంచి పవన్ సొంత రెక్కలతో పార్టీని ముందుకు నడిపారన్నారు. ఆయన ఎప్పుడూ రాజకీయలబ్ధి కోసం పనిచేయలేదని, మానవత్వం, నిజాయితీతో కూడిన ప్రయాణం మాత్రమే చేశారని, ఆయన్ను విమర్శించే హక్కు ఎవరకీ లేదన్నారు. అధినేత పవన్‌కల్యాణ్‌ను ఎవరైనా కించపరిచేలా మాట్లాడితే జనసైనికులు, వీరమహిళలు ఖండించాలన్నారు. దానికి ప్రజలు ఆమోదించే భాషనే ఉపయోగించాలని సూచించారు.

**అందరినీ గుర్తిస్తారు..**

కూటమిలో ఉన్న మూడు పార్టీలు సమానమేనని, కలిసికట్టుగా పనిచేస్తేనే ఇంతటి ఘనవిజయం సాధించామని చెప్పారు. పార్టీ గురించి పనిచేసిన అందరి గురించి పవన్‌కల్యాణ్‌కు తెలుసునని, సరైన సమయంలో ఇవ్వాల్సిన గుర్తింపు ఇస్తారని నాదెండ్ల తెలిపారు. సభ నిర్వహణకు ఇప్పటికే కమిటీలు ఏర్పాటు చేశామని, కమిటీలో పేర్లు లేకపోయినా ఆసక్తి ఉన్నవారు ఆ కమిటీలతో కలిసి పనిచేయవచ్చని సూచించారు. కమిటీల్లోని సభ్యులంతా సమన్వయంతో పనిచేసి పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు జనసేనపైనే ఉందన్నారు. నిష్కలంకమైన నాయకుడు పవన్‌కల్యాణ్ ఆలోచన ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ హరిప్రసాద్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, సహా జనసేన ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు

## గుంటూరు, కృష్ణా... ఇప్పుడు చిత్తూరు

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ లో వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను భయపెడుతున్నాయి. ఇప్పటికే అనేక మంది అరెస్టయ్యారు. కొందరు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. మరికొందరు ఇంకా జైలులోనే రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఇప్పటికే మాచర్లమాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ లు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. తర్వాత కొన్ని రోజుల క్రితం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా సినీ నటుడు పోసాని కృష్ణమురళికి రైల్వే కోడూరు కోర్టు పధ్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. దీంతో పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై వైసీపీలో జోరుగా చర్చ జరుగుతుంది.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన నాటి నుంచి టీడీపీ, జనసేన క్యాడర్ నుంచి ఒకటే డిమాండ్ వినపడుతుంది. తమ అధినేతలను,వారి కుటుంబాలను కించపర్చే విధంగా మాట్లాడిన వారిని ఇంకా ఎందుకు లోపలెయ్యలేదంటూ తెలుగు తమ్ముళ్లు ఆవేశంగా ప్రశ్నిస్తున్నారు. అయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. కానీ తొమ్మిది నెలలవుతున్నా తమ అధినేతలను, కుటుంబ సభ్యలను కించపర్చిన వారిని అరెస్ట్ చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అరెస్ట్ చేయాలంటూ నిలదీస్తున్నారు. నిజంగా ఇది అధికారంలో ఉన్న నేతలపై కొంత ఒత్తిడి పెరిగిందనే చెప్పాలి. కానీ ఇప్పుడు పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై పెద్దయెత్తున ఊహాగానాలు చెలరేగుతున్నాయి. మాజీ మంత్రి కొడాలి నాని ఇందులో ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారని చెబుతున్నప్పటికీ, ఈసారి మాత్రం చిత్తూరు జిల్లాకు చెందిన ఒక నేతను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. అనంతపురం జిల్లాకు చెందిన హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మార్చి 5వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే గోరంట్ల మాధవ్ కంటే ముందుగా రెడ్డి సామాజికవర్గం నేత ఒకరిని అరెస్ట్ చేసే అవకాశముందని టీడీపీ క్యాడర్ పెద్దయెత్తున చర్చ జరుగుతుంది.ఇప్పటికే సదరు నేతపై అనేక కేసులు నమోదయి ఉండటంతో పాటు అనేక అక్రమాలు గత ప్రభుత్వ హయాంలో జరిగాయన్న నిర్ధారణకు రావడంతో త్వరలోనే అరెస్ట్ కు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. అదే జరిగితే వైసీపీలో ఒక కుదుపు కుదిపినట్లే అవుతుంది. ఎందుకంటే బడా నేతను అరెస్ట్ చేయడంతో టీడీపీ నేతలతో సుదీర్ఘకాలం వైరం ఉన్న ఆ నేత పనిపట్టాలని చిత్తూరు జిల్లా టీడీపీ నేతలు కూడా పట్టుబడుతున్నారు. దీంతో త్వరలోనే ఆ నేతను అరెస్ట్ చేసే అవకాశముంది. ప్రస్తుతం కృష్ణా, గుంటూరు జిల్లాలకే పరిమితమయిన అరెస్ట్ ల పర్వం చిత్తూరు జిల్లాకు పాకే అవకాశముందని తేలడంతో ఫ్యాన్ పార్టీలో కొంత అలజడి రేగిందనే చెప్పాలి. మొత్తం మీద వరస అరెస్ట్ లతో వైసీపీ నేతలు భయపడిపోతున్నారు.

## నిధుల లేకుండానే నిర్మాణం

**విజయవాడ :** అసంబద్ధ రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ తమకంటూ అమరావతిని ప్రజా రాజధానిగా ఏర్పాటు చేసుకుందన్నారు పయ్యావుల కేశవ్. దీనికి ఆనాడు ఆమోదం తెలిపి.. అధికారంలోకి రాగానే మాట మార్చారని వైసీపీపై విమర్శలు చేశారు. మాట మార్చడమే కాకుండా.. అమరావతి విధ్వంసానికి కూడా నడుం బిగించారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాట పట్టి తమను తాము కాపాడుకుంటూ రాజధానిని కూడా కాపాడుకున్నారని కితాబు ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా. రాజధాని పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పయ్యావుల ప్రకటించారు. రాజధాని అనేది ఓ ప్రాంతం కోసం కాదు... రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే గ్రోత్ ఇంజిన్‌గా అమరావతిని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.మహారాష్ట్ర అభివృద్ధికి ముంబై ఎంత కీలకమో, తెలంగాణ వృద్ధికి హైదరాబాద్ ఎంత ముఖ్యమో, మనరాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి అమరావతి నిర్మాణం అంతే అవసరమన్నారు పయ్యావుల. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ప్రపంచ స్థాయి మౌలిక నదుపాయాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా అమరావతిని ముంబై, హైదరాబాద్‌తో సరితూగే ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ చేసిన కామెంట్స్ గుర్తు చేశారు. రాజధాని నిర్మాణం కోసం అంత డబ్బులు ఇవ్వలేం... కాబట్టే మూడు రాజధానుల ఏర్పాటు అన్నారన్ని తెలిపారు. రాజధాని వనుల నిర్మాణం కోసం బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదని వివరించారు.కానీ రాజధాని పనులు ప్రారంభం కాబోతున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్టు అని మరోసారి పునరుద్ఘాటించారు. తనకు తానే ఆర్థిక వనరులు సంపాదించుకునే ప్రాజెక్టు అమరావతి అని పేర్కొన్నారు. అది నిజమని ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంక్, హడ్కో వంటి ఆర్థిక సంస్థల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమరావతికి నిధులు నమకూర్చే ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. దీనితో రాష్ట్ర బడ్జెట్ సహాయం లేకుండానే స్వీయ పెట్టుబడి వనరులు కలిగిన రాజధాని నగర ప్రాజెక్టుగా 'అమరావతి' మారిందన్నారు.

# ఇంటర్ పరీక్షలకు జోష్ తో హాజరైన విద్యార్థులు





### సూళ్లూరుపేటలో ప్రశాంతంగా తొలి ఇంటర్ పరీక్షలు

### హాల్‌టికెట్ నెంబర్లు చూసుకునేందుకు ఇబ్బందులు

### పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్ నరసింహారావు

స్వర్ణసాగరం సూళ్లూరుపేట మార్చ్ 01 :

తొలి ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ప్రశాంత వాతావరణంలో జరిగాయి.పరీక్షల సమయానికి ముందుగానే విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాల వద్దకు చేరుకున్నారు.పరీక్ష కేంద్రాలలో వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష పల్లకి అనుమతించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ అయోమయం నెలకొంది.పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు హాల్ టికెట్ల నెంబర్ల చూసుకునేందుకు వీలులేని విధముగా ఎత్తయిన గోడలపై నోటీస్ గుడ్డను ఏర్పాటు చేశారు.విద్యార్థుల్లో గందరగోళం పరిస్థితి నెలకొంది.దీనిని గమనించిన తల్లిదండ్రులు తమ పిల్లల పరీక్షలపై అధికారులు అలసత్వం వ్యవహరిస్తున్నారని ఆవేదనకులోనయ్యారు. ఇదంతా గమనించి స్పందించిన తహసిల్దార్ ఎస్.వి.నరసింహారావు కళాశాలను పరిశీలించారు.పరీక్షల నిర్వహణలో ఇటువంటి తప్పిదాలు పునరావృత్తం కాకుండా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన బాధ్యత మసాలా ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.మూడు కేంద్రాలు కలిపి 847 మంది విద్యార్థులు పరీక్ష రాయల్సుండగా అందులో 32 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తెలిపారు తెలియజేసినట్లు తెలిపారు.

## జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా భేటీ బచావో.. భేటీ పడావో





వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మార్చి 01

వరదయ్యపాలెం గోవర్దన పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా భేటీ బచావో. భేటీ పడావొ.ఈ కార్యక్రమంలో. భాగంగా బాలికలచే సైకిల్ ర్యాలీ.. మొక్కల నాటే కార్యక్రమం ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన పై అవగహన కల్పించారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని బాలికల చదువు ఇంటికి వెలుగు అని, దేశ ఆర్థిక ప్రగతికి పట్టుగొమ్మలు అని అన్నారు.. ప్రతి ఇల్లు ఆనందంగ అభివృద్ధి చెందాలంటే బాలికలు విద్యావంతులుగా ఎదగాలని అపుడే ఆ కుటుంబంతో పాటు గ్రామం దేశం అభివృద్ధి చెందుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ బజావతీ అన్నారు .ఐసీడీఎస్ సూపర్ వైజర్ శిల్పా ఉపాధ్యాయులు హరనాథ్ ముద్దుకృష్ణ అంగన్ వాడి కార్యకర్త పాల్గొన్నారు

## ట్రాన్స్కో ఏఈ గా శివకుమార్ బాధ్యతల స్వీకరణ

గుడిపాల స్వర్ణసాగరం మార్చ్ 1



గుడిపాల మండలం నూతన ట్రాన్స్కో ఏఈ గా శివకుమార్ శనివారం కొత్తపల్లి సెక్షన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు ఈయన ఇదివరకు చిత్తూరు టౌన్ మిట్టూర్ సెక్షన్ నందు సబ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై గుడిపాల మండల ఏఈగా బదిలీపై వచ్చారు ఇదివరకు ఇక్కడ ఇన్చార్జిగా కరీముల్లా ఖాన్ విధులు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా నూతన ఏ ఈ శివకుమార్ మాట్లాడుతూ మండలంలో రైతుల యొక్క విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలను సత్వరం పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు అనంతరం నూతన ఏఈ గా బాధ్యతలు స్వీకరించిన శివ కుమార్ ను విద్యుత్ శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ నెల వంక శుభాకాంక్షలు

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్

### డోర్నకల్ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా

స్వర్ణసాగరం డోర్నకల్ మర్చి 01



నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని, పెద్ద ఎత్తున పేదలకు జకాత్, ఫిత్రా పేరుతో దానధర్మాలు చేస్తారని అయన గుర్తు చేశారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందన్నారు.ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు,క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయన్నారు. మానవ సేవ చేయాలనీ రంజాన్ పండుగ సమస్త మానవాళికి మహమ్మద్ ప్రవక్త గారి యొక్క సందేశాన్ని అందిస్తుందని గుర్తుచేశారు.మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు.

## కనిపించిన నెలవంక.. షురైన ఉపవాసాలు

### మైనార్టీ నాయకులు ఖాదర్ బాబా,ఫరీద్

స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 01





ముస్లిం సోదరులకు అత్యంత ముఖ్యమైన పర్వదినం రంజాన్. దేశవ్యాప్తంగా నిన్న శుక్రవారం నెలవంక కనిపిస్తాదని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు.కానీ ఏ ప్రాంతంలో కనిపించలేదు. శనివారం నెలవంక దర్శనం ఇవ్వడంతో ముస్లింలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రేపటి నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా,ఫరీద్ మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు.అల్లాహ్ దేవుని దయ కరుణ అందరికీ మార్గదర్శకం అన్నారు.ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపినట్లు తెలియజేశారు.

## "రాజుపాలెండంపింగ్ యార్డ్ నుంచి" 'చెత్త ప్రాసెసింగ్'

### శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారాయణ ఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు స్వర్ణ సాగరం మార్చ్1

పెంట దిబ్బలు పేరుతో పేరుకుపోయిన రాజుపాలెం డంపింగ్ యార్డ్ నుంచి చెత్తను ప్రాసెసింగ్ చేసే క్రమంలో శనివారం రాష్ట్ర మంత్రిపొంగూరు నారాయణ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరూ 23.88 కోట్లతో 34 వేల మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేసి 20 శాతం సిమెంట్ ఫ్యాక్టరీలకు ప్లాస్టిక్ లేకుండా మిగిలిన మట్టి వ్యర్థాలను ఫిల్లింగ్ కు పంపుతున్నట్లు తెలిపారు అక్టోబర్ నాటికి ఈ ప్రక్రియ పూర్తి కాబోతుందని తెలిపారు ఈ డంపింగ్ యార్డ్ తొలగించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారుఈ స్థానం లో పార్కు నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి నారాయణ చెప్పడాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి స్వాగతించారు నారాయణ దూరదృష్టని కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## బాస్కెట్ బాల్ క్రీడాకారిణికి అన్న ఆధ్వర్యంలో సన్మానం





బంగారుపాళ్యం,స్వర్ణసాగరం.మార్చ్ 1

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న తగ్గువారిపల్లి గ్రామ పంచాయతీ కి చెందిన సెమివుల్లా సుల్తానా కుమార్తె ఎస్. జాస్మిన్ బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయి జాతీయస్థాయిలో పాల్గొని వచ్చిన సందర్భంగా చిత్తూరు జిల్లా ముస్లిం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ అహ్మద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా షేక్ ఫిరోజ్ అహ్మద్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా లోనే బంగారుపాళ్యం మండలానికి చెందిన ముస్లిం అమ్మాయి ఇంతటి ఘనత సాధించడం మన జిల్లా మండలానికి గర్వకారణమని కొనియాడారు అనంతరం రాష్ట్ర ముస్లిం చిత్తూరు జిల్లా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఫిరోజ్ అహమద్ ఆధ్వర్యంలో జాస్మిన్ కు సన్మానంతో పాటు పదివేల రూపాయల నగదుతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి షౌకత్,రాష్ట్ర సమన్వయకర్త రషీద్, పూతలపట్టు నియోజకవర్గం అధ్యక్షుడు కాజా,గౌరవాధ్యక్షుడు రహీం పాల్గొన్నారు

## డోర్నకల్ సెయింట్ ఆగ్నేస్ పాఠశాల లో ఘనంగా ఫేర్ వెల్ డే



స్వర్ణసాగరం డోర్నకల్ మర్చి 01

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలోని సెయింట్ ఆగ్నీస్ పాఠశాలలో శనివారం ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పలు సంస్కృతి కార్యక్రమాలతో అలరించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హెలిన్ రాణి కరస్పాండెంట్ అంథోని, మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. జరగబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. తమ పాఠశాలలో చదువుకున్న ఏంతో మంది విద్యార్థులను డాక్టర్లు గా ఇంజనీర్లుగా తీర్చిదిద్దామని చెప్పుకోవడానికి ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. తమ పాఠశాల సాధించిన విజయాలలో ప్రతి ఒక్క టీచర్ కృషి ఎంతో ఉందని పాఠశాల టీచర్లను వారు అభినందించారు.

## ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు తెలిపిన జలీల్ అహ్మద్



కోట స్వర్ణసాగరం మార్చి 1

నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు టీడీపీ తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు,ప్రార్థనలు,క్రమశిక్షణ పాటిస్తారని,పెద్ద ఎత్తున పేదలకు జకాత్,ఫిత్రా పేరుతో దానధర్మాలు చేస్తారని గుర్తు చేశారు.రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం,దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయన్నారు.ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలనిఆయన ఆకాంక్షించారు.

## యాదవుల ఎదుగుదలకు తోడ్పడాలి



డోర్నకల్ స్వర్ణసాగరం మర్చి 01

యాదవుల ఎదుగుదలకు తోడ్పడాలని భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసరి నగేష్ యాదవ్ కోరారు. ఢిల్లీలోని కాంగ్రెస్ ఏఐసిసి నేత అజయ్ సింగ్ యాదవ్ ను కలిసిన ఆయన యాదవులకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని అందుకు అందరి సహకారం కావాలని కోరారు.ఏండ్ల తరబడి వెనకబాటు గురవుతున్నామని తెలిపారు.బీసీ ల అంశాన్ని ప్రస్తావించినట్లు తెలుస్తోంది.ఆయన వెంట యాదవ సోదరులు ఉన్నారు.

# వేరే ఊరి పాఠశాల మాకొద్దు మా ఊరి పాఠశాలే మాకు ముద్దు-సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి

**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 01**

విప్పమానుపట్టెడ గ్రామపంచాయతీ నందు మండల ప్రజా పరిషత్ పాఠశాల ఎస్ఎంసి మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ ప్రధాన ఉద్దేశం పాఠశాలల విలీనం గురించి ప్రభుత్వ యొక్క అభిప్రాయాన్ని విద్యార్థులు యొక్క తల్లిదండ్రులకు తెలియపరిచి వారి యొక్క నిర్ణయాలను మండల విద్యాశాఖ అధికారులకు తెలియపరచవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. స్పందించిన సర్పంచ్ వి లక్ష్మీపతి రెడ్డి విద్యార్థి యొక్క తల్లిదండ్రుల సలహాలు తీసుకొని తదుపరి విద్యార్థి తల్లిదండ్రులతో ఈ విధంగా తెలియపరచడం జరిగినది. మన ఊరి పాఠశాల మనకి ముద్దు వేరే ఊరి పాఠశాల మనకొద్దు. అని సర్పంచ్ విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియపరిచారు. మన పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకోవడానికి




విద్యార్థులకు కావలసినటువంటి సౌకర్యాలు అన్ని మన పాఠశాల నందు కలవు, కావున మన పాఠశాలలను హై స్కూల్ వరకు విద్యా బోధనలు చెప్పుకొనుటకు మనకి అవకాశం కలదు, కనుక విద్యాశాఖ అధికారులు దీని దృష్టిలో ఉంచుకొని మా పాఠశాల భవనమును సందర్శించి మా పాఠశాల నందు ఉన్నటువంటి సదుపాయాల దృష్టిలో ఉంచుకొని మా పాఠశాలకు హైస్కూల్ హోదా కల్పించవలసిందిగా పత్రికా విలేకరుల ద్వారా విద్యాశాఖ అధికారులకు తెలియపరుస్తున్నానని తెలియచేసారు. అదేవిధంగా పాఠశాల నందు కావలసిన సదుపాయాలు సమకూర్చుటకు జిల్లా విద్యాశాఖ అధికారికి మరియు జిల్లా కలెక్టర్ కు విన్నవిం చారు. కూడా సందర్శి ంచి మన పాఠశాలను మోడల్ పాఠశాలగా అనుమతించి అభివృద్ధి పరచాల్సిం దిగా కోరుచున్నానని మన జిల్లా విద్యాశాఖ అధికారులకు మరి యు మండల విద్యా శాఖ అధికారులకు తెలియపరుస్తూ విద్యా ర్థులు యొక్క తల్లిద ండ్రులు నిర్ణయం కూడా ఇదేనని ఈ కార్యక్రమంలో తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు మేరీ పద్మ కుమారి మరియు విద్యార్థి యొక్క తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రథమ పౌరుడు పాఠశాల యొక్క చైర్మన్ మరియు సర్పంచ్ అయినటువంటి వి లక్ష్మీపతి రెడ్డి కూడా పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## మండలంలో ముమ్మరంగా పారిశుధ్య ప్రత్యేక కార్యక్రమాలు

## చెత్తను సంపద కేంద్రాలకు తరలింపు

## ఈఓపిఆర్డి ఎం రేణుక

**స్వర్ణ సాగరం ఓజిలి మార్చి 01:**

గ్రామ పంచాయతీలోని రహదారులు, కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఈఓపిఆర్డి ఎం రేణుక పేర్కొన్నారు. ఓజిలి మండలంలోని 26 గ్రామపంచాయతీలో పారిశుధ్య ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, పారిశు



ధ్య కార్మికులు శనివారం చెత్త కుప్పలను పరిశుభ్రం చేశారు. డి ఎల్ పీఓ రవీంద్రబాబు, ఎంపీడీవో విజయలక్ష్మి ఆదేశాలు మేరకు ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామపంచాయతీలో ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలను ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్య కార్మికులు చెత్తకుప్పలు, రోడ్లను పరిశుభ్రం చేస్తూ, రోడ్డుకు కిరువైపులా ఉన్న చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. ఈ చెత్తతో కేంద్రాల్లో ఎరువులను తయారు చేస్తున్నట్లు తెలియజేశారు. అన్ని చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకొని వచ్చి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను యధావిధిగా నిర్వహించాలని తెలియజేశారు.

# ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించిన రాష్ట్ర బడ్జెట్



## జనసేన నేత సురేష్ నాయుడు

**వెంకటాచలం స్వర్ణ సాగరం మార్చ్ 1**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నట్లు సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బి సురేష్ నాయుడు పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా రూపొందించిన బడ్జెట్ రూ 3 ,22359 ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరపడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. తల్లికి వందనం అన్నదాతలకు భరోసా సాగునీటి రంగానికి కేటాయింపులు జనజీవన్ మిషన్ కేంద్ర ప్రభుత్వ పథకం అమలు తదితర ప్రయోజనాలు రాష్ట్రానికి దోహదపడతాయని తెలిపారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కు అభినందనలు తెలిపారు

# స్వామివారి నీ దర్శించుకున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్



**కాణిపాకం, మార్చ్ 1 స్వర్ణ సాగరం**

స్వామివారిని దర్శించుకున్న కడప జిల్లా మైదుకూరు శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ .కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారిని దర్శించుకున్న కడప జిల్లా మైదుకూరు శాసన సభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

# సోమిరెడ్డిని పరామర్శించిన చిందేపల్లి.



**పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్1.**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దాల సోమశేఖర్ రెడ్డిని శనివారం ఆపార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిందేపల్లి మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. 71వ నంబర్ జాతీయ రహదారి మార్గంలో ఎగువచావలి గ్రామం వద్ద కారు బోల్తా పడిన ఘటనలో ఎలాంటి గాయాలు లేకుండా బయటపడిన విషయం విధితమే. దాంతో సమాచారం తెలుసుకున్న మధుసూదన్ రెడ్డి మద్దాలి నివాసానికి వెళ్లి ప్రమాదం జరిగిన విషయాలపై ఆరా తీసి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు బాలాజీ, సారథి, మునివర్ధన్ రెడ్డి ఉన్నారు.

# ఎమ్మెల్యే సహకారం-మోహన్ రెడ్డి చొరవతో పెన్నక్క చెరువుకు తెలుగుగంగ నీటి విడుదల



**కోట స్వర్ణసాగరం మార్చి 1**

గూడూరు డివిజన్ లోనే అతి పెద్ద చెరువు అయిన పెన్నకి చెరువుకి తెలుగుగంగ నీరు విడుదల చేయడంతో ఆయకట్టు రైతులు సాంప్రదాయ మత్స్యకార గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.పెన్నక్క చెరువు ఆయకట్టు పరిధిలో సుమారు 6000 ఎకరాలు వరి పంటసాగు చేస్తున్నారు. పెన్నకి చెరువు చుట్టుపక్కల గ్రామాల 270 గిరిజన కుటుంబాలు సాంప్రదాయమత్స్యకారులుగా ఈ చెరువులో లభించే మత్స్యసంపద మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెన్నక్క చెరువులో లభిస్తున్న మత్స్య సంపద మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనుల కొరకు ప్రభుత్వం ఉచితంగా 12 లక్షల చేప పిల్లలను చెరువులో విడుదల చేయడం జరిగింది.చేప పిల్లల ఎదుగుదల ఆయకట్టు రైతులు రెండో పంట సాగించుకొనుటకు చెరువులో నీరు సమృద్ధిగా ఉండాలని దూరదృష్టితో ఆలోచించిన నీటి సంఘం అధ్యక్షులునెల్లూరు మోహన్ రెడ్డి గూడూరు శాసన సభ్యులు సునీల్ కుమార్ సహకారంతో 120 క్యూసెక్కుల నీటిని తెలుగుగంగ ద్వారా పెన్నకి చెరువుకి విడుదల చేయడంతో అటు ఆయకట్టు రైతులు,గిరిజనమత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తూ మోహన్ రెడ్డికి,గూడూరు శాసన సభ్యులు సునీల్ కుమార్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గత ప్రభుత్వం స్థానిక సాంప్రదాయం మత్స్యకారులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన 217 జీవోను రద్దుచేసి చెరువులలో లభించే మత్స్య సంపదను స్థానిక మత్స్యకారులు వేటాడి జీవనం సాగించే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జీవోరద్దు చేయడం ద్వారా పేదల పక్షపాతి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని నిరూపించడం జరిగిందని నెల్లూరు మోహన్ రెడ్డి తెలిపారు.

# వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 1**

వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటానని పూతలపట్టు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు శనివారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం లోని పాలేరు పంచాయతీ నందు వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశం మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పూతలపట్టు నియోజవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే లలిత థామస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 నెలల కాలంలో తెలుగుదేశం పార్టీ అరాచకాల పైన, పట్టణాల్లో గ్రామాల్లో జరుగుతున్నటువంటి దౌర్జన్యాలపై ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్క వైఎస్సార్సీపి కార్యకర్తకు అండగా ఉంటామని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, లలితా థామస్



తెలిపారు. మండల కన్వీనర్ పాలేరు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ 9 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న పాపం అని ఆయన మండిపడ్డారు. వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఎన్నో పార్టీలను చూసాము కానీ, ఇంతటి దురాక్రమణ చేస్తున్నటువంటి పాలనను ఎప్పు డూ చూడలేదని, ప్రజలకు ఇచ్చిన హామీ లను తుంగలో తొక్కేయడంతో ప్రజలు తిరిగి వైఎస్ఆర్సిపి పార్టీని కోరుకుంటున్నారని, ఇటువ ంటి రౌడీయిజం ఎంతకాలం పనిచేయదని ఆయన కార్యకర్తల సమావేశంలో తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి సోమశేఖర్, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, పాలాక్షి రెడ్డి, ప్రభు నాయుడు, థామస్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అహ్మద్, మండల ఎస్సీ సెల్ నాయకులు ఇ.నాగరాజు, మండల యువత అధ్యక్షులు గజేంద్ర ఎంపిటిసిలు సర్పంచులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన పూతలపట్టు ఎంఎల్ఏ మురళీమోహన్



**ఐరాల, మార్చి1 స్వర్ణసాగరం**

ఐరాల చిత్తూరు జిల్లా, గంగాధరనెల్లూరు నియోజకవర్గం, రామానాయుడుపల్లెలో ఫించన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గోనేందుకు విజయవాడ నుండి రేణిగుంట విమానాశ్రయంకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఘన స్వాగతం పలికారు. రేణిగుంట విమానాశ్రయం వద్ద నారా చంద్రబాబు నాయుడు కి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, చిత్తూరు, తిరుపతి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "అధికారం ఉన్నా లేకున్నా" ప్రజల వెంటే 'నేనుంటా'



## పొదలకూరు పర్యటనలో మాజీ మంత్రి కాకాణి

**పొదలకూరు స్వర్ణ సాగరం మార్చ్ 1**

అధికారం ఉన్నాలేకపోయినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వైకాపా నేతలకు కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన రెడ్డిస్పష్టం చేశారు. శనివారం పొదలకూరు మండల కేంద్రంలో స్థానిక నేత కోడూరు శ్రీనివాసులు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రికి స్థానిక నేతలు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు కార్యకర్తల తో ఇష్టాగోష్టిగా అనేక విషయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో తాను ప్రజల వైపుగా ప్రజావాణిని వినిపించేందుకు నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

# జిల్లా ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అహ్మద్ కు సన్మానం



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చ్ 1**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలానికి చెందిన షేక్ ఫిరోజ్ అహ్మద్ కు రాష్ట్ర ముస్లిం ఐక్యవేదిక తరపున శనివారం ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించి బొకే ఇచ్చి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ముస్లిం ఐక్యవేదిక చిత్తూరు జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఫిరోజ్ అహ్మద్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తనకు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించిన ముస్లిం సోదరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ముస్లిం సోదరులకు ఎంతటి కష్టం ఎదురైనా తాను ముందుండి సమస్యలను పరిష్కరిస్తామని ముస్లిం సోదరులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సంతపేట సౌకత్, రాష్ట్ర సమన్వయకర్త ఎస్ రషీద్, చిత్తూరు జిల్లా ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు ఎస్. ఫిరోజ్ అహ్మద్, పూతలపట్టు నియోజవర్గ గౌరవాధ్యక్షులు రహీం, అధ్యక్షులు కాజా, ఉపాధ్యక్షులు జైనుల్, రిటైర్డ్ డిఇఓ డాక్టర్ అజమాతుల్లా అజిత్ భాయ్,సాలిహ సేటు, గఫర్ బాయ్,సాబిర్, చందులాల్,బాబా,సెమివుల్లా,సాలియా,తదితరులు పాల్గొన్నారు

# పైలెట్ ప్రాజెక్టుగా తోటపల్లి గూడూరు...ఎంపీడీవో వెల్లడి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చ్ 1**

మండలంలో ఎస్టీలు 396 మంది ఆధార్ కార్డు నమోదు చేసుకోకపోవడం ఆధార్ పోగొట్టుకోవడం తదితర కారణాల దృష్ట్యా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచన మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతోపైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి త్వరలో ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు తెలిపారుఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి నెల్లూరు ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ విషయంలో చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



నెల్లూరు స్వర్ణసాగరం మార్చి 1

విద్యార్థులకు కృష్ణ కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో శనివారం రంగనాయకుల పేట పీఎంఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఒక మైలురాయని పదో తరగతిలో ఉత్తీర్ణమైన కేంద్ర కేంద్ర ప్రభుత్వంలో బ్యాంకు ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. పదవ తరగతి పరీక్షలు జాగ్రత్తగా రాసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు కోరారు. జీవితాన్ని మార్పు చేసే శక్తి పదో తరగతికి మాత్రం ఉందని వారన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకొని తాము చదివిన స్కూలుకు కుటుంబానికి దేశానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని వారు కోరారు. తమ ఆశయాలు ఆలోచనలు పదో తరగతి నుంచి నిర్ణయించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కృష్ణ, నటుడు దర్శకుడు సింగంశెట్టి మురళి, ఏ. జయప్రకాష్, ప్రముఖ ఇంద్రజాలకులు ఏకే రాయలు, ఉపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు, వసుమతి, గోవర్ధన్, నాగరాజు, త్యాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు. పెన్సిల్లు ఎరేసర్. స్కేల్స్. తదితర వస్తువులు అందజేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు పాటలు ఎంతగానో ఆకర్షించాయి.

## "స్మశాన భూమిలో" 'హ్యాండ్ బోర్' ఏర్పాటు



హరిజనవాడ శ్రేయోభిలాషి 'ధర్మదేవ్.'

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చ్1

సేవ చేయాలన్న తలంపు పట్టుదల కార్యసాధక లక్షణాలు కలిగి ఏ సమస్యనైనా జంకు గొంకు లేని మనస్తత్వం కలిగిన సేవాభిమాని పేరులో ధర్మ గుణం కలిగిన ఊటుకూరు ధర్మదేవ్అత్యంత అవసరమైన స్మశాన భూమిలో నీటి సమస్య తొలగించేందుకు బోర్ వేయడాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలివి. మండలంలోని కోడూరు పంచాయతీ చెన్నపల్లి పాలెం గ్రామ హరిజనవాడకు చెందినఊటుకూరు ధర్మదేవ్ తమ గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం సొంత నిధులతో హ్యాండ్ బోర్ ఏర్పాటు చేశారు, గతంలో నీటి కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించి ఈ నిర్ణయం తీసుకున్నారు త్వరలో దారి ఏర్పాటు కూడా చేయించేందుకు కృషి చేస్తున్నట్లు ధర్మదేవ్ తెలిపారు

## 10న గాంధీజీఆశ్రమంలో ఫల సాయం వేలం పాటలు

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చ్ 1

మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీజీ ఆశ్రమంలో ఈ నెల 10 ఆశ్రమానికి సంబంధించిన ఫల సాయం కు చెందిన వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ కమిటీ పేర్కొన్నారు. ఆశ్రమానికి చెందిన 2 ఎకరాల 14 సెంట్లు భూమిలో గల మామిడి ఇతర పాలవృక్షములు అదేవిధంగా కొబ్బరి మొక్కలు వేసి ఉన్న 1 ఎకరా 37 సెంట్లు మొక్కలలో అంతర పంట సాగు చేసుకునేందుకు (ఆకుకూర పంటలు అరటి సాగు3 సంవత్సరాల కాలమునకు అనుభవించు కొనేందుకు ఇందుకూరుపేట తహసిల్దార్ ఆధ్వర్యంలో సోమవారం బహిరంగబీజు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్ను సంప్రదించాలని సూచించారుగణేశం కల్పనమ్మ ఆశ్రమ కన్వీనర్ 96 400 27 128

## వైష్ణవి కార్మికులు రిలే నిరాహార దీక్షలకు సిఐటియు మద్దతు



పెళ్లకూరు స్వర్ణ సాగరం మార్చ్ 1.

పెళ్లకూరు మండలం పునబాక గ్రామంలో ఉన్న శ్రీ వైష్ణవి డెయిరీ వద్ద కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు శనివారం సిఐటియు నాయకులు, జై భీమ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు శివకవి ముకుంద, గురవయ్య, మణి మాట్లాడుతూ 15 సంవత్సరముల నుండి పనిచేస్తున్న వారికి చట్టపరమైన రాయితీలు ఇవ్వకుండా కనీసం పిఎఫ్ కూడా లేకుండా పనిచేస్తున్నా కార్మికులను కల్తీ లడ్డు ఘటనతో పరిశ్రమను సీజ్ చేయడంతో కార్మికులకు రావలసిన చట్టపరమైన రాయితీలు కోసం పది రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికుల యాజమాన్యం చట్టపరమైన రాయితీలు ఇస్తామని మోసం చేసి టర్మినేషన్ పంప్ పై సంతకాలు పెట్టించుకున యాజమాన్యం పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ నాయకులు పులి శ్రీకాంత్, పుట్టయ్య,విజయ్ భాస్కర్, బలరాం, జగదీష్, గంగాధర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో షార్ "స్పేస్ ఆన్ వీల్స్" ఎగ్జిబిషన్

- విద్యార్థులలో ఉత్సుకత పెంచేందుకు రాకెట్లు, ఉపగ్రహాల నమూనాల ప్రదర్శన

శ్రీసిటీ,స్వర్ణ సాగరం మార్చి 01, 2025:



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని, ఇస్రోకు సంబంధించిన సమాచారం అందించడంతో పాటు అంతరిక్ష సాంకేతికతపై విద్యార్థుల ఉత్సుకతను పెంచేందుకు శ్రీసిటీ మరియు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (ఎస్డిఎస్సి) షార్ ఆధ్వర్యంలో శ్రీసిటీలో "స్పేస్ ఆన్ వీల్స్" మొబైల్ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. శుక్ర, శని వారాలలో సాగిన రెండు రోజుల ప్రదర్శనలో స్థానిక IIIT, Krea విశ్వవిద్యాలయం, అకార్డ్ స్కూల్, చిన్మయ విద్యాలయ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో భారతదేశపు మొట మొదటి ఉపగ్రహ ప్రయోగ వాహనం నుండి తాజా పురోగతి వరకు వివిధ ప్రయోగాలు, లాంచ్ ప్యాడ్లు, చంద్రయాన్-1, మంగళయాన్, రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్లు, ఇండియన్ రీజనల్ సెన్సింగ్ అప్లికేషన్లు, శాటిలైట్ కమ్యూనికేషన్ టెక్నాలజీలకు సంబందించిన ఆకర్షణీయ నమూనాలను ప్రదర్శించారు. ఈ నమూనాలను వీక్షించి, వాటి వివరాలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు మంచి అనుభూతిని, విజ్ఞానాన్ని పొందారు. సంక్లిష్టమైన అంతరిక్ష సాంకేతికతను వివరించడంతో పాటు సైన్స్, సాంకేతికత పట్ల ఆసక్తిని పెంచే రీతిలో విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించిన షార్ డైరెక్టర్ రాజరాజన్ కు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కృత్ఞతలు తెలిపారు. షార్ అధికారి కిరణ్ నేతృత్వంలోని ఒక బృందం, ఇస్రో కు సంబందించిన వివిధ ప్రయోగాలను ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు వివరించారు. అంతరిక్ష సాంకేతికతలో పరిశోధనలు, కెరీర్ అవకాశాల పట్ల యువకులను ప్రేరేపించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా వారు తెలిపారు

# కూటమి ప్రభుత్వ తొలి పూర్తి స్థాయి బడ్జెట్లో తల్లికి వందనం అన్నదాత సుఖీభవ లకు నిధులు

### తూపిలి రాధాకృష్ణా రెడ్డి

కోట స్వర్ణసాగరం మార్చి 1

గత ఏడాది జూన్ 12వ తేదీన అధికారం చేపట్టిన తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తొలి సారిగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్లో తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పథకాలకు నిధులు కేటాయించడం జరిగిందని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు,ప్రతి నెలా ఒకటవ తేదీన సచివాలయం సిబ్బందితో కలిసి సామాజిక పింఛన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా సచివాలయం సిబ్బంది శ్రీమతి షాలిని,శ్రీమతి సింధూరిలతో కలిసి పింఛన్లు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకాన్ని గత దీపావళి నాడు ప్రారంభించగా మరో రెండు పథకాలు అయిన అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం పథకాలకు ఫిబ్రవరి 27న తేదీన ప్రవేశ పెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించడం జరిగిందని చెప్పారు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది మే నెలలో తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా అంత మంది పిల్లలకు 15000 రూపాయలు వంతున ఆర్థిక సహాయం అందించేందుకు బడ్జెట్లో 9400 కోట్లు కేటాయించడం జరిగిందని అలాగే జులై నెల నుండి కేంద్ర ప్రభుత్వం 2000 వంతున మూడు విడతల్లో విడుదల చేసే 6000 రూపాయలతో కలిపి 20 వేల రూపాయలు ప్రతి ఏడాది అన్నదాత సుఖీభవ పథకం కింద అందించేందుకు బడ్జెట్లో 6300 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు, గత వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి పది లక్షల కోట్లకు పైగా అప్పు చేసి రాష్ట్రాన్ని నాశనం చేసిన నేపథ్యంలో అన్ని విభాగాల్లో నిధుల లేని పరిస్థితిలో సమర్థుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో యువ నాయకుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కృషితో సంపద సృష్టితో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ రంగాల్లో సర వేగంగా ముందుకు వెళుతున్నదని అన్నారు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో కూడా వివిధ రాష్ట్రాల్లో ఆ పథకం అమలు పట్ల అధ్యయనం జరుగుతుందని ఆ అధ్యయనం అనంతరం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి పథకం ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి మహిళకు నెలకు పదిహేను వేల రూపాయలు ఇచ్చే పథకం కూడా కూటమి ప్రభుత్వం ద్వారా అమలు చేయడం జరుగుతుందని వివరించారు,వైకాపా ప్రభుత్వ అరాచక అసమర్థ అవినీతి ఆటవిక ప్రజాస్వామ్య వ్యతిరేక రాజ్యాంగ విరుద్ధ పాలనతో విసిగి వేసారిన రాష్ట్ర ప్రజలు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ఏర్పాటు అన్ని విధాల తోడ్పాటును అందించి అఖండ విజయాన్ని చేకూర్చిన క్రమంలో రాష్ట్ర ఆకాంక్షలకు అనుగుణంగా విద్యా ఉపాధి హార్దిక సమృద్ధి చేకూర్చేందుకు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు,కూటమి ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేని వైకాపా అరాచక మూకలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా దుష్ప్రచారాన్ని సాగిస్తున్నారని ఇప్పటికే గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లతో బుద్ధి చెప్పిన రాష్ట్ర ప్రజలు భవిష్యత్తులో వైకాపా పార్టీకి నామరూపాలు లేకుండా చేయడం ఖాయమని రాధాకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.



## విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 01

రేణిగుంట లోని రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నందు జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రెయిన్బో స్కూల్ నందు విద్యార్థులచే వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేసి సైన్స్ ఎక్సపో లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన రెయిన్బో గ్రూపు ఆఫ్ స్కూల్స్ కరెస్పాండంట్ పి అతావుల్లా ఖాన్, ప్రిన్సిపాల్ సాయిరా బాను లు మాట్లాడుతూ సైన్స్ మరియు టెక్నాలజీపై ఆసక్తిని పెంపొందించడానికి, విద్యార్థులను కొత్త వాస్తవాలు మరియు ఆవిష్కరణలను ఆసక్తితో నేర్చుకోవడంలో ఉపయోగ పడుతుందన్నారు. ఆధునిక యుగంలో విజ్ఞానం అనేది అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందని, విజ్ఞానం వల్ల సమాజాభివృద్ధికి దారితీసే ఎన్నో కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతున్నాయన్నారు.తమ విద్యార్థులను భవిష్యత్తు





సవాళ్లకు సిద్ధం చేయడమే లక్ష్యంగా, సమకాలీన ప్రపంచంలో విజ్ఞానానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడానికి మా పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మా యువ శాస్త్రవేత్తలు తమ సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించారు. విజ్ఞానం, సాంకేతికత, జీవన విధానంలో సైన్స్ పాత్ర తదితర అంశాలపై ప్రాజెక్టులు రూపొందించి వాటిని వివరించారు. వైద్యశాస్త్రం, భౌతికశాస్త్రం, పరిసరాల సంరక్షణ, ఆహార భద్రత వంటి విభిన్న రంగాల్లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సంవత్సరం ప్రత్యేకంగా రొబోటిక్స్, ఏఐ సైకాలజీ, కోడింగ్, తదితర అత్యాధునిక విషయాలపై విద్యార్థులు తమ ప్రతిభను చూపారన్నారు. ఈ ప్రదర్శనలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను మంత్రముగ్ధులను చేయడంతో పాటు, భవిష్యత్తు తరం ఎంతగా సాంకేతికతను అవగాహన చేసుకుంటోందో తెలియజేశాయన్నారు. రొబోట్స్ ద్వారా ఆటోమేషన్, ఏ ఐ ఆధారిత మానసిక విశ్లేషణ, చిన్న వయస్సులోనే కోడింగ్ నేర్చుకోవడం వంటి అంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విశేషంగా పాల్గొన్నారు. విద్యార్థుల శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడం, వాటిని ప్రాయోగికంగా అర్థం చేసుకోవడం కోసం ఇలాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహిస్తామని స్కూల్ యాజమాన్యం వెల్లడించింది.

## జయ భారత్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం




నెల్లూరు స్వర్ణసాగరం మార్చి 1

కొడవలూరు మండలం, నార్త్ రాజుపాళ్లెం లో శనివారంమెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు . ఈ శిబిరానికి ముఖ్య అతిధి గా కోవూరు, శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జయభారత్ హాస్పిటల్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలలో నేను, మా కుటుంబం ఎల్లపుడు సహకారం అందిస్తామని తెలిపారు. అనారోగ్యం బాగాలేక మా దగ్గర కి వచ్చిన వారికి మేము జయభారత్ కి పంపుతామన్నారు. అక్కడ మంచి వైద్యం, తక్కువ ఖరీదు అందిస్తారు గనుక. జయభారత్ మాది అని భావిస్తామన్నారు. ఎంపీ. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జయ భారత్ సంస్థ అంటే మంచి అభిప్రాయం ఉందన్నారు ఈ కార్యక్రమం కు తప్పకుండ వెళ్ళమని చెప్పారని తెలిపారు. కోవూరునియోజకవర్గం లో మెడకల్ క్యాంపు పెట్టడం మా ప్రజలకు వైద్య సేవా చేయడం మా అదృష్టం గా భావిస్తున్నామన్నారు. భవిష్యత్ లో జయభారత్ హాస్పిటల్ తో కలసి పనిచేస్తామని తెలిపారు. ఈ శిబిరం లో జనరల్ పిజీషియాన్ డాక్టర్ శ్రీహర్ష, జనరల్ సర్జరీ డాక్టర్ సునీల్ కుమార్,కంటి విభాగం డాక్టర్ శ్రీలక్ష్మి,గర్భకోశ విభాగం డాక్టర్ ప్రత్యూష,చిన్నపిల్లల విభాగం డాక్టర్ కిషోర్,కిడ్నీ విభాగం డాక్టర్ సురేంద్ర కుమార్,ఎముకలు, కీళ్ళు విభాగం డాక్టర్ ప్రసన్న కుమార్ రెడ్డి పాల్గొని వైద్య సేవలు అందించారు కార్యదర్శి హరికుమార్ రెడ్డి మాట్లాడుతూ. హాస్పిటల్ కు వేమిరెడ్డి కుటుంబం సహాయ సహకారాలు అందించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు కొడవలూరు మండలం లోకూడా సేవకార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ శిబిరం లో 250ముందుకి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లుజనరల్ మేనేజర్ గురప్రసాద్ తెలిపారు. 97 మంది కి కంటి పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరమున్నా వారికి జయభారత్ హాస్పిటల్ లో ఉచితంగా ఆపరేషన్ చేస్తామని తెలిపారు. ఈ శిభిరం విజయవంతం కావడానికి పనిచేసిన కార్యకర్తలు అందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ శిబిరం లో ప్రశాంతి రెడ్డి కుమారుడు డాక్టర్ అర్జున్ రెడ్డి పాల్గొన్నారు. శిబిరం లో పాల్గొన్న డాక్టర్స్ ను ఎమ్మెల్యే సన్మానం చేశారు. ఈ శిబిరంలోజయభారత్ హాస్పిటల్ కమిటీ సభ్యులు డాక్టర్ సివి సుబ్రహ్మణ్యం, డాక్టర్ జీవి కృష్ణా రెడ్డి, గుర్రం సుధాకర్, సుబ్బారావు, స్థానిక టిడిపి నాయకులు శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల త్యాగం వృధా కాలేదు





మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ప్రకాష్ మాదిగ

చిత్తూరు, స్వర్ణసాగరం, మార్చ్ 1

మంద కృష్ణమాదిగ నాయకత్వంలో గత 30 ఏళ్లుగా మాదిగ, ఉప కులాలు చేసిన సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగం వృధా కాలేదని మాదిగ రిజర్వేషన్ పోరాటం సమితి జిల్లా అధ్యక్షులు ప్రకాష్ మాదిగ కొనియాడారు. శనివారం చిత్తూరు పట్టణంలోని స్థానిక తాలూకా దర్గా సర్కల్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎం.ఆర్.పి.ఎస చిత్తూరు నియోజకవర్గ ఇంచార్జ్ ముటుకూరు గోపాల్ మాదిగ, ఎం ఎస్ పి నియోజకవర్గ ఇంచార్జ్ పులికింటి రమణ మాదిగ, చిత్తూరు టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళిత ఉద్యమాల్లో సువర్ణ అక్షరాలతో లిఖించబడ ఏకైక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలు దళితుల్లో అన్ని కులాలకు అందించేందుకు ఎమ్మార్పీఎస్ కృషి చేసిందన్నారు. ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలితంగా సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణ సాధించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణములకు నిర్ణయం తీసుకుని చట్టబద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం అమర వీరుల చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మాజీ సభ్యులు పులివారి బాబు మాదిగ, మధు మాదిగ, వీరప్ప మాదిగ, కరుణాకరన్ మాదిగ, శివ మాదిగ, వెంకటేష్ మాదిగ, శ్రీనివాసులు మాదిగ, రాజ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గున్నారు.

# మాదిగ అమర వీరుల కుటుంబాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

### దండు వీరయ్య మాదిగ డిమాండ్

**మడకశిర స్వర్ణ సాగరం మార్చి 01**

మడకశిర పట్టణంలోని డి ఎచ్ పి ఎస్ కార్యాలయంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు అద్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏ పి ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన మీరా సాహెబ్ మాదిగ తూర్పు గోదావరి, చిర్రనాగేశ్వర్ రావు మాదిగ పక్షిమగోదావరి, తెలబండ్ల రవి మాదిగ అనంతపూర్, ప్రభాకర్ మాదిగ కర్నూల్, సురేందర్ మాదిగ హైదరాబాద్, దామోదర్ మాదిగ హైదరాబాద్, మహేష్ మాదిగ హైదరాబాద్, బారతి మాదిగ హైదరాబాద్, పెద్దాడ ప్రకాష్ మాదిగ విశాఖపట్టణం, పోతులయ్య మాదిగ అనంతపూర్, రాజెల్లయ్య మాదిగ హైద్రాబాద్, పి రఘురాం మాదిగ మడకశిర, మీసాల నాగరాజు మాదిగ మడకశిర, రంగనపల్లి రాయుడు మాదిగ మడకశిర. వారి కుటుంబాలకు పదిలక్షల చొప్పున ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి మూడెకరాల భూమిని కొనుగోలు చేసి ఇవ్వాలని మరియు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వపు ఉద్యోగం కల్పించి పూర్తిగా వారిని ఆదుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిను డిమాండ్ చేశారు. మరి ముఖ్యంగా అమరుల ఆశయమైన ఎస్సీ వర్గీకరణ (ఏబీసీడీ ) లను రెండు తెలుగు రాష్ట్రాల్లో సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా అమలు పరచాలన్నారు.అదే విధంగా 2025 రాష్ట్ర బడ్జెట్ లో ఎస్సీలకు కేటాయించిన 22500 కోట్ల రూపాయలను ఎస్సీలవారి సంక్షేమానికే వినియోగించాలని మలుపు పథ కం ద్వారా ఇదివరకే ఏర్పాటుచేసిన లేదర్ పా ర్కులను పునః ప్రారంభించి నిరుద్యోగ మాదిగ యువతను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీ అంజినప్ప, ఎం శ్రీనివాస్, మటం లక్ష్మీనారాయణ, పి డి ఎస్ యు నాయకుడు ఉమేష్ నాయక్, ఎం ఎస్ రఘు నాథ్, టీ అర్ అంజి,హనుమంతు, కాంతరాజు, రోద్దం రామ కృష్ణ, మూర్తి, నరసింహరాజు, సోమప్ప విద్యార్థులు రవి, హనుమంతు, చరణ్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు నిధులు కేటాయించాలి

### బడ్జెట్లో 309 కోట్లు నిధులు కేటాయింపు
### నిరసన వ్యక్తం చేసిన సిపిఐ మండల శాఖ

**చంద్రశేఖరపురం, స్వర్ణ సాగరం, మార్చి 1**

రాష్ట్ర బడ్జెట్లో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు 309 కోట్లు మాత్రమే నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ చంద్రశేఖరపురం పట్టణంలోని కెనరా బ్యాంక్ సెంటర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ మాట్లాడుతూ 1994 సంవత్సరంలో వెలుగొండ ప్రాజెక్ట కు సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధం చేసి వెలిగొండ ప్రాజెక్ట కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని ఇప్పటికీ 31 సంవత్సరాలు గడిచిందని అన్నారు తదుపరి 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా రెండోసారి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు కానీ ఇప్పటికీ ప్రభుత్వాలు మారిన వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయింపులు నామమాత్రంగా కేటాయిస్తున్నారని అన్నారు ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రాంతం ఇప్పటికి త్రాగునీరు సాగునీరు కొరకు ఈ ప్రాంత ప్రజల రైతులు కరువుతో ఆనేక ఇబ్బందులు పడుతూ జీవనోపాధి కోసం పట్నాలకు వలసలు వెళ్తున్నారని తెలిపారు అత్యంత ప్రాధాన్యత కలిగిన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడానికి 4000 వేల కోట్లు అవసరం అవుతాయని ప్రాజెక్టును ఇటీవల సందర్శించిన ప్రజా ప్రతినిధులు తెలిపారని అలాగే బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారని తెలిపారు 2025–26 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన నిధులలో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం 309 కోట్లు మాత్రమే కేటాయించడంతో ఈ ప్రాజెక్ట ఎప్పటికీ పూర్తి కావాలని అన్నారు ఈ బడ్జెట్ పశ్చిమ ప్రాంత ప్రజలను రైతులను నిరాశపరిచిందని అన్నారు ఈ విధముగా బడ్జెట్ కేటాయిస్తే వెలుగొండ ప్రాజెక్ట 15 సంవత్సరాలకు కూడా పూర్తి కాదని అన్నారు కావున బడ్జెట్ ను పునః సమీక్షించి రెండువేల కోట్లు బడ్జెట్ కేటాయించి ప్రాజెక్ట పూర్తి చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల అభి ష్టాన్ని నెరవేర్చేందుకు ప్రభుత్వం పై ప్రకాశం జిల్లా మంత్రులు, శాసనసభ్యులు , ప్రజా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో చర్చించి ఎడారిగా మారిన పశ్చిమ ప్రాంతాన్ని కరువు ప్రాంతంలో చేర్చి వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్లు కేటయించి పశ్చిమ ప్రాంత ప్రకాశం ప్రజల అభిష్టాన్ని నెరవేర్చాలని తెలిపారు ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జాయింట్ సెక్రెటరీ సవరం రమేష్, బందారు వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు నల్లగట్ల నారాయణ, బి వెంకటయ్య, బి వెంకటేశ్వర్లు, ఎస్ పెద్దయ్య, వి అంజయ్య, షేక్ నాయబ్ రసూల్, కేశవరావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు




## భేటీ బచావో -బేటి పడావోపై అవగాహన

**పామూరు, స్వర్ణసాగరం, మార్చి 1**



పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం బేటి బచావో–బేటి పడావో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు లలో భాగంగా ఐ సి డి ఎస్, స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ కే సజన అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల పద్మజ, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ లు మాట్లాడుతూ ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి అలాగే లింగ సమానత్వం లింగ వివక్షత నేరాలు గురించి, పిల్లల్ని రక్షించే చట్టం గురించి, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగింది. చిన్నతనం నుంచి మంచి విలువ నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులు ఎదగాలని, ఆడపిల్లల పైన స్త్రీల పైన జరుగుతున్న దాడుల వారికి ఉండబడిన హక్కుల గురించి స్కూల్ పిల్లలకు వివరిస్తూ నేడు సమాజంలో ఆడపిల్లలకు జరుగుతున్నటు వంటి లింగ సమానత్వం, లింగ వివక్షతకు, హింసలకు గురి కాకుండా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను వారికి పెంపొందించుకునే విధంగా వారిలో ఆత్మశైర్యాన్ని పెంచడంతో పాటు ఈ విధంగా మీరు సిద్ధం కావాలని అన్నారు. ఇది ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజున మొక్కల నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినిలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

### షేక్ నాయబ్ రసూల్ (బడే) షేక్ రజ్జాబ్ బాషా

**చంద్రశేఖరపురం, స్వర్ణసాగరం మార్చి 1**





ముస్లిం సోదర సోదరీమణులకు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ నాయకులు మహారాష్ట్ర (చంద్రపూర్) షేక్ నాయబ్ రసూల్ (బడే) షేక్ రజ్జాబ్ బాషా పవిత్ర రంజాన్ పండుగ (ఈద్ ముబారక్) శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ మాసం ప్రారంభమైనదని రంజాన్ మాసపు నెలవంకను చూసిన ముస్లిములు చెన్నా పెద్ద స్త్రీ పురుషులందరూ 30 రోజులపాటు ఉపవాస దీక్షలు అలాగే తెల్లవారుజామున 5 గంటల లోపు భోజన పానీయాలు తీసుకొని సాయంత్రం 6 గంటల 30 నిమిషాల వరకు ఎలాంటి ఆహార పానీయాలు తీసుకోకుండా మనసును అల్లా పై ఉంచి ఉపవాసాలు ఉంటారని అలాగే ప్రతిరోజు ఐదు పూటలా నమాజులు చేస్తూ రంజాన్ నెలలో ప్రత్యేకమైన తరావే నమాజులు రాత్రి 8:30 నుండి 10 గంటల వరకు మసీదులలో నిర్వహిస్తారని ఈ ఈ సందర్భంలో ముస్లింలు అధిక సంఖ్యలో నమాజులకు హాజరవుతారు 30 రోజులపాటు కటోర ఉపవాసాలు అనంతరం రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో ఘనముగా జరుపుకుంటారు ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అల్లాహు దీవెనలు ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు

# ఎం.ఎస్.రాజుకు హోంమంత్రి ఆత్మీయ పలకరింపు





### – మడకశిర ఎమ్మెల్యే నివాసానికి హోంమంత్రి

**మడకశిర స్వర్ణ సాగరం మార్చి 02**

మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజును రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆత్మీయంగా పలకరించారు. అనంతపురం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన హోంమంత్రి ఎం.ఎస్.రాజు నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పలకరించారు. హోంమంత్రికి ఎం.ఎస్.రాజు కుటుంబ సభ్యులతో పాటు మడకశిర నియోజకవర్గానికి చెందిన కార్యకర్తల నుండి ఘన స్వాగతం లభించింది. మడకశిర నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ నిర్మాణం విషయాలపై హోంమంత్రి ఎం.ఎస్.రాజుతో చర్చించారు. లా అండ్ ఆర్డర్, తదితర విషయాల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని ఎం.ఎస్.రాజును హోంమంత్రి కోరారు. ఎం.ఎస్.రాజు కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా ఫోటోలు దిగారు. హోంమంత్రితో పాటు ఎం.ఎస్.రాజు నివాసానికి హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ వచ్చారు. తన నివాసానికి వచ్చిన వారికి ఎం.ఎస్.రాజు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

## భేటీ బచావో -బేటి పడావో అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవ కృపావరం, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్




**చంద్రశేఖరపురం స్వర్ణసాగరం మార్చి 1**

చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం బేటి బచావో–బేటి పడావో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు లలో భాగంగా ఐ సి డి ఎస్, స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదర్ ఉన్నిషా అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ దేవ కృపావరం, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ లు మాట్లాడుతూ ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి అలాగే లింగ సమానత్వం లింగ వివక్షత నేరాలు గురించి, పిల్లల్ని రక్షించే చట్టం గురించి, గుడ్ టచ్ –బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా మగపిల్లలు ఆడపిల్లల్ని గౌరవించాలి. చిన్నతనం నుంచి మంచి విలువ నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని, ఆడపిల్లల పైన స్త్రీల పైన జరుగుతున్న దాడుల వారికి ఉండబడిన హక్కుల గురించి స్కూల్ పిల్లలకు వివరిస్తూ నేడు సమాజంలో ఆడపిల్లలకు జరుగుతున్నటు వంటి లింగ సమానత్వం, లింగ వివక్షతకు, హింసలకు గురి కాకుండా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను వారికి పెంపొందించుకునే విధంగా వారిలో ఆత్మశైర్యాన్ని పెంచడంతో పాటు ఈ విధంగా మీరు సిద్ధం కావాలని అన్నారు. ఇది ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజున మొక్కల నాటాలని కోరారు. అనంతరం కిషోర్ బాలికల చేత సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకబృంద%శీ%, విద్యార్థినీ విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విజయనగరం ఎంపీ కలిశెట్టి ని కొప్పల్లి సురేష్ లను కలిసిన ఆకుపాటి



**పామూరు, స్వర్ణ సాగరం, మార్చి 1**

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ను అలాగే కొప్పల్లి సురేష్ లను ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మిత్రబృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు





### ఆర్ కె వలి, షేక్ నాయబ్ రసూల్

**చంద్రశేఖరపురం, స్వర్ణ సాగరం, మార్చి 1**

ముస్లిం సోదర సో దరీమ ణులకు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ నాయబ్ రసూల్ ఆర్ కె వలి పవిత్ర రంజాన్ పండుగ (ఈద్ ముబారక్) శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ మాసం ప్రారంభమైనదని రంజాన్ మాసపు నెలవంకను చూసిన ముస్లిములు చెన్నా పెద్ద స్త్రీ పురుషులందరూ 30 రోజులపాటు ఉపవాస దీక్షలు అలాగే తెల్లవారుజామున 5 గంటల లోపు భోజన పానీయాలు తీసుకొని సాయంత్రం 6 గంటల 30 నిమిషాల వరకు ఎలాంటి ఆహార పానీయాలు తీసుకోకుండా మనసును అల్లా పై ఉంచి ఉపవాసాలు ఉంటారని అలాగే ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అల్లాహు దీవెనలు ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు

# మహిళా కౌన్సిలర్ వివాహ వేడుకలలో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి, స్వర్ణ సాగరం, మార్చి 01:**

దర్శి పట్టణం, శివరాజ్ నగర్ లోని టిడిపి నాయకులు కల్లూరి నరసింహులు – నాగ మల్లేశ్వరి ల కుమార్తె టిడిపి 15వ వార్డ్ కౌన్సిలర్ కల్లూరి మహేశ్వరీ వివాహ వేడుకలో దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య , మున్సిపల్ కమిషనర్ మహేష్ వివిద హెూదాల్లో ఉన్న నాయకులు, కౌన్సిలర్ లు, మహిళలు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నా, టిడిపి యువ నాయకులు దారం సుబ్బారావు, బత్తుల శ్రీనాద్, ఇత్తడి దినకర్, టిడిపి మండల కన్వీనర్ పత్తిపాటి అంజి, బెల్లా శ్రీను, నరసింహారెడ్డి, మరియు టిడిపి – జనసేన – బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





**దర్శి, స్వర్ణ సాగరం, మార్చి 01:**

దర్శి మండలం, కొత్తపల్లి గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని పెన్షన్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామ ప్రజలు గొట్టిపాటి లక్ష్మికి ఆత్మీయ స్వాగతం పలికారు. లక్ష్మి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారం, గ్రామ రహదారి అభివృద్ధి, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలను నిలిపివేయకుండా, ప్రతి హామీని అమలు చేసేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని, యువ నాయకులు ఐ. టి, పరిశ్రమల మంత్రి నారా లోకేష్ ని ప్రశంసించాను. పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశాను. ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు, ఎంపీడీవో కృష్ణమూర్తి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, పంచాయతీ సెక్రెటరీ, సిబ్బంది, గ్రామ టిడిపి నాయకులు గొర్రె సుబ్బారెడ్డి, నియోజకవర్గం లోని వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, గ్రామం లోని నాయకులు, మహిళలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా హేంజేరు సిద్దేశ్వర స్వామి సిడిమాను ఉత్సవాలు

**అమరాపురంస్వర్ణ సాగరం మార్చి1**



మండల పరిధిలో ని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలోభాగంగా శనివారం సిడిమాను ఉత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారిని దేవాలయం నుండి ఊరేగింపుగా తీసుకుని వచ్చి తూగు మంచం లో ప్రతిష్టాపన చేసి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. పురాతన ఆచారాల ప్రకారం సినిమాను ఎక్కుభక్తులు సిద్దేశ్వర స్వామిని దర్శించుకునిసిడిమాను కార్యక్రమంలో ఉపవాస దీక్షలో భక్తిశ్రద్ధలతోపాల్గొన్నారు.నాయకులు ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, కుమార్ స్వామి, జయకుమార్, రామచంద్రప్ప, శివకుమార్, ఓంకార స్వామి, తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నివసతులనుఏర్పాటుచేసినారు.అదేవిధంగా .ఈ కార్యక్రమంలో ఎలాంటిఅవాంఛనీయసంఘటనలు జరగకుండా మడకశిర సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలోఎస్సైలు ఇషాక్ భాషా ,రాజకుల్లయప్ప, వీరేష్ లు100మంది పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు, విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ నిర్వహించిన ప్రకాశం పోలీసులు





## మహిళలు, చిన్నారుల రక్షణ, వారి భద్రతే మా ప్రధాన ధ్యేయం

## ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**ఒంగోలు స్వర్ణ సాగరం, మార్చి 01:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఓపెన్ హౌస్ ను సందర్శించిన మహిళలు, విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు. మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని, స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైస్డ్ యాప్స్ మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన బాలికలందరూ మంచిగా చదువుకొని సమాజానికి, దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడాలన్నారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం, సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్1098, ఉమెన్ హెల్ప్ లైన్181,పోలీస్ హెల్ప్ లైన్100 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930, పోలీస్ కంట్రోల్ రూమ్ 9121102266 తెలియజేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళల హక్కులు, సాధికారికత పై అవగాహన కార్యక్రమాలు




## కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

## కలెక్టర్ కార్యాలయం వద్ద నుండి ర్యాలీ ప్రారంభం

## ర్యాలీలో పాల్గొన్న ఐసిడిఎస్ పీ డి హేనా సుజన్

**ఒంగోలు, స్వర్ణ సాగరం, మార్చి 01:**

మహిళలందరూ ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నుంచి వారం రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించడానికి అధికార యంత్రాంగం పలు ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ రిమ్స్ వరకు సాగింది. ఈ ర్యాలీలో పట్టణంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు, అంగన్ వాడీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు మహిళల హక్కులు, సాధికారత పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, డి సి పి ఓ దినేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రజల కొరకు మినరల్ ప్లాంట్లను ప్రారంభించిన అపోలో హాస్పిటల్ డైరెక్టర్ జి నరోత్తం రెడ్డి



**స్వర్ణసాగరం తవణంపల్లె మార్చ్-01**

గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో అపోలో గ్రూప్ చైర్మన్ పద్మ విభూషణ్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి ఏర్పాటుచేసిన అక్షయ ధార పథకంలో భాగంగా మండలంలోని గల్లా వాళ్ళ ఊరు , ఎగుతడకర పంచాయతీ వెంకటాపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ గురుకువారిపల్లి నరోత్తం రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నరోత్తం రెడ్డి మాట్లాడుతూ అపోలో గ్రూప్ చైర్మన్ పద్మ విభూషణ్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి తన సొంత మండలానికి మంచి చేయాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా అరగొండ అపోలో సంపూర్ణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా మండలంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఉద్దేశంతో అపోలో గ్రూప్ ఆధ్వర్యంలో మండలంలో దాదాపు 20 గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ సేవా కార్యక్రమాలను చేయడానికి అపోలో గ్రూప్స్ డైరెక్టర్ ఉపాసన గారు ఎంతో ముందుండి మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారని వివరించారు ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి భారతి మధు కుమార్ ఎంపీటీసీ ఇంద్రాణి గంగయ్య నాయకులు గాంధీ బాబు జొన్న గురకల రాజశేఖర్ రెడ్డి టి పుత్తూరు పాలాక్షి రెడ్డి, భూపతి నాయుడు టోటల్ హెల్త్ సి సి ఓ రాంబాబు అపోలో ఫార్మసీ డిజిఎం సత్యరెడ్డి అపోలో హాస్పిటల్స్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# అర్హత కలిగిన లబ్ధిదారులుకు కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపాలి



## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 01:**

ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శనివారం మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి నగర్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హత పొంది కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ముందు గత ప్రభుత్వం ఆరు నెలల నుండి పెన్షన్లు మంజూరును ఆపియున్న విషయం విదితమే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఇప్పటికి 8 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ ఇంతవరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని అర్హత కలిగి లబ్ధిదారులుకి కొత్త పెన్షన్ల మంజూరు కొరకు చాలామంది లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. పెన్షన్ లే వారి కుటుంబానికి ఆర్థిక భరోసాని కావున వారికి ప్రభుత్వం చొరవ చూపి కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేసినట్లయితే వారి కుటుంబాలలో ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడినట్లుగా ఉంటుందని, కావున ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కొత్త పెన్షన్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని చైర్మన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినారు. అలాగే డయాలసిస్ పెన్షనర్ల విషయంలో ప్రభుత్వం వారికి వస్తున్న పెన్షన్లు ఆపి అర్హతపై విచారణ చేస్తున్నారని అలా కాకుండా పెన్షన్లు ఇస్తూ విచారణ జరిపి అనర్హులను గుర్తించి వారికి పెన్షన్ ఆపితే బాగుంటుంది, కావున ప్రభుత్వం పెన్షనర్ల విషయంలో చాలా జాగ్రత్తగా మరియు స్పష్టంగా చర్యలు తీసుకొని తక్షణమే పెన్షనర్లకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ కోరినారు.

# ఇంటింటికి వెళ్లి మొబైల్ వాహనం ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయాలి



## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం, మార్చి 01:**

పేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి రేషన్ పంపిణీ పథకం కోసం వినియోగిస్తున్న మొబైల్ వాహనాలు ఇంటింటికి వెళ్లి సబ్సిడీ సరుకులను పంపిణీ చేయాల్సిందేనని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలో రేషన్ పంపిణీ చేస్తున్న మొబైల్ వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ వివరాలు పంపిణీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న కార్డుదారులతో నేరుగా మాట్లాడి రేషన్ పంపిణీ ఎలా ఉంది? సక్రమంగా సరుకులు పంపిణీ చేస్తున్నారా? లేదని క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రేషన్ పంపిణీ చేయు వాహనదారులు పట్టణములో ఒకే చోట వాహనాన్ని నిలిపివేసి సరుకులు పంపిణీ చేస్తున్నట్లు లబ్ధిదారు నుండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఎండియూ ఆపరేటర్ సూచించారు. బియ్యం తమవద్ద ఉంచుకొని లబ్ధిదారులతో వేలిముద్ర వేయించి నగదు పంపిణీ చేస్తున్నట్లయితే ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యం

**ధర్మవరం స్వర్ణ సాగరం, మార్చి 01:**

పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ కార్యదర్శి నాగభూషణ కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో ఈనెల తొమ్మిదవ తేదీ ఆదివారం నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే 65 వేలకు పైగా కంటి ఆపరేషన్లతో పాటు, ఉచితంగా కంటి అద్దాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈనెల తొమ్మిదవ తేదీ ఆదివారం ఉదయం ఏడు



గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ( టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల) శిబిరమును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంపునకు వచ్చువారు బీపీ, షుగర్ ఎక్కువ ఉన్నవారు పరీక్షలు నిర్వహిం చుకొ ని, తగ్గించుకున్న తర్వాత రావాలని తెలిపారు. ఈ శిబిరంకు దాతలుగా కీర్తిశేషులు లలితమ్మ, కీర్తిశేషులు బిఎల్ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు జివి రాజగోపాల్ రెడ్డి కోడలు సుగుణమ్మలు వ్యవహరించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉచిత చికిత్సలతో పాటు ఉచిత ఆపరేషన్, ఉచితంగా అద్దాలు ఇవ్వబడునని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. కంటి చికిత్సలకు వచ్చేవారు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ గుర్తింపు, ఓటర్ కార్డులలో ఏదేని రెండు జిరాక్స్ కాపీలు, మూడు ఫోటోలు, సెల్ నెంబర్తో చిరునామాతో రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ,గ్రామీణ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి వెలుగును ప్రసాదించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్, అసిస్టెంట్ గవర్నర్ రత్నశేఖర్ రెడ్డి, కొండయ్య, బోనాల శివయ్య, పెరుమాల దాస్, గట్టు హరినాథ్, బండారు వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



**ధర్మవరం స్వర్ణ సాగరం, మార్చి 01:**

ధర్మవరం మండలం దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొట్లూరు జడ్ పీ హెచ్ హెచ్ ఎస్ నందు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పుష్పలత, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప స్కూల్ హెడ్ మాస్టర్ జగన్నాథం ఆధ్వర్యంలో తొమ్మిది మంది విద్యార్థిని విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే విద్యార్థిని విద్యార్థులకు కంటి జాగ్రత్తలు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పుష్పలత ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప హెడ్మాస్టర్ జగన్నాథం హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు సిహెచ్ఓ అఖిల ఆశా కార్యకర్తలు స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.'

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు

**బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి**

**దర్శి, స్వర్ణ సాగరం, మార్చి 01:**



రంజాన్ నెల ప్రారంభమవుతున్న సందర్భంగా దర్శి నియోజకవర్గం ముస్లిం సోదరసోదరీమణులకు దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజుల పాటు నియమ నిష్ఠలతో ముస్లింలు కఠిన ఉపవాస వ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని మరియు క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని అన్నారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే ఈ నెలలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతి రోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్ను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని బూచేపల్లి తెలిపారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ - యువకునికి తీవ్ర గాయాలు

**కురిచేడు, స్వర్ణ సాగరం, మార్చి 01:**



కురిచేడు మండలం, పొట్లపాడు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలలోకి వెళితే దొనకొండ మండలం, భూమనపల్లి కి చెందిన దారా గోపి కుటుంబ సభ్యులతో మిరపకాయల కోతకు కురిచేడు మండలం పొట్లపాడు గ్రామం నకు కూలీ పనుల కోసం వచ్చి పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై పొట్లపాడు గ్రామంలోకి వస్తుండగా రైల్వే బ్రిడ్జి వద్ద మూలమలుపులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడం వల్ల దారా గోపికి తలకు తీవ్రమైన గాయం అవడంతో , స్థానికుల సమాచారం మేరకు కురిచేడు 108 సిబ్బంది పైలట్ వెంకటప్పయ్య, ఈఎంటి యోహానులు అతనికి ప్రధమ చికిత్స చేసుకుంటూ వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నాటుసారా తయారీని అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టాలి



**ధర్మవరం స్వర్ణ సాగరం, మార్చి 01:**

రెవెన్యూ డివిజనల్ అధికారి, ధర్మవర వారు నవోదయ 2.0 కార్యక్రమం మీద ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నాటుసారా తయారీని ఎట్టి పరిస్థితులలో అడ్డుకోని పూర్తిగా నిర్మూలించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాటుసారా వల్ల కలిగే దుష్ప్రభావాలు మరణాలు మరియు తదితర సమస్యలను గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచడం కోసం కృషి చేయాలి అన్నారు. ఇందులో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజలు అధికారులు కలిసి కట్టుగా నాటు సారా తయారీ ని అరికట్టాలని కోరారు.

# తిరుపతిలో మూడు రోజుల గొర్రెలు, మేకల పెంపకం శాస్త్రీయ శిక్షణ విజయవంతం

**స్వర్ణ సాగరం ఏర్పేడు :-**



మార్చి 1, 2025 – ఎస్ఓఎస్ చిల్డ్రన్ విలేజెస్ ఇండియా –తిరుపతి, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం సహకారంతో ఫిబ్రవరి 27 నుండి మార్చి 1, 2025 వరకు మూడు రోజుల శాస్త్రీయ గొర్రెలు, మేకల పెంపకం శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్) మరియు (నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్) మద్దతు అందించాయి.ఈ శిక్షణలో ఫ్యామిలీ స్ట్రెంథనింగ్ (యఫ్ఎస్ ) ప్రోగ్రామ్ ద్వారా ఎంపికైన 20 మంది కేర్గివర్లు (సంరక్షకులు) పాల్గొన్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో గొర్రెలు, మేకల పెంపకం, పోషకాహారం, వ్యాధి నియంత్రణ, ప్రజనన, మార్కెటింగ్ తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా శిక్షణ ఇవ్వబడింది.ఈ కార్యక్రమానికి శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయ ఉపకులపతి జె వి రమణ (వైస్ ఛాన్సెలర్ ), విస్తరణ విభాగం డైరెక్టర్ బి శోభమని (డిఈ ), ఐసీఆర్ మరియు నార్మస్ శాస్త్రవేత్త బాలకృష్ణన్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ సిఛ్ శ్రీలత మరియు శిక్షణ కోఆర్డినేటర్ సుజాత హాజరై , శాస్త్రీయ పద్ధతుల ద్వారా పశుపోషణను మెరుగుపర్చుకోవడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని వివరించారు. ఎస్ఓఎస్ చిల్డ్రన్ విలేజెస్ తరఫున శ్రీ వి. సత్యనారాయణ (లొకేషన్ ఇన్చార్జ్) మరియు శ్రీ మునిరత్నం (కోవర్కర్) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.శిక్షణ ముగిసిన అనంతరం ప్రతి కేర్గివర్కు రెండు గొర్రెలను పంపిణీ చేసి, శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. %హూా% చిల్డ్రన్ విలేజెస్ ఇండియా %–% తిరుపతి కుటుంబాల ఆర్థికాభివృద్ధి కోసం ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ, స్వయం సమృద్ధిని లక్ష్యంగా ముందుకు సాగుతుంది.

# మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రం ఉంటుంది

**సిడిపిఓ సరోజినీ**

**కనిగిరి స్వర్ణ సాగరం, మార్చి 01:**



ఆధునిక కాలంలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ దేశాభ్యుదయానికి వారధులుగా నిలుస్తున్నారని కనిగిరి సి డి పి ఓ సరోజినీ అన్నారు. మహిళా దినోత్సవ పురస్కరించుకొని మార్చి ఒకటి నుండి ఏడో తేదీ వరకు మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా శనివారం ఎన్జీవో కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆడపిల్లలకు బర్త్డే సెలబ్రేషన్ చేసి మొక్కలు నాటించి బేటి బచావో భేటీ పడావో అనే నినాదముతో ఎన్జీవో గర్ల్స్ హైస్కూల్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి సిడిపిఓ సరోజినీ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వలంబము అవలంభించి ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో గౌరవంతో పాటు తన కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుందని సమాజంలో ఇప్పటికీ మహిళల పట్ల కొన్నిచోట్ల గౌరవం దక్కలేదని అందుకే మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రం ఉంటుందని అన్నారు. సృష్టికి మూలం అబలని మానవ మనుగడుకు ఆడదే ఆధారమని ఆమె కొనియాడారు. కనుక ప్రతి ఒక్క ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించి భవిష్యత్తుకు నాంది పలకాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్ సుమతి అంగన్వాడి కార్యకర్తలు మల్లీశ్వరి సత్యవతి సుజాత విష్ణు ప్రియ డివిజన్ రిజ్వాన సుశీల అంకమ్మ పాల్గొన్నారు.

# సజావుగా 95 శాతము పింఛన్లు పంపిణీ చేశాం



**మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**

**ధర్మవరం స్వర్ణ సాగరం, మార్చి 01:**

ధర్మవరం పట్టణములోని 40 వార్డులలో వివిధ రకాలైన పింఛన్లను 95 శాతంతో సిబ్బంది అధికారుల ద్వారా పంపిణీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు వార్డులలో పెన్షన్లు పంపిణీ చేసే వాటిపై ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు, చేనేత, గీత, ఒంటరి మహిళలు, వితంతువులు తదితర పెన్షన్ల కు సంబంధించిన 18,067 మందికి పెన్షన్లు రాగా సాయంత్రం ఐదు గంటల వరకు 7 కోట్ల 85 లక్షల 67 వేల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన వాటిని (ఆదివారం సెలవు ఉన్నందున) మూడవ తేదీ లోపల పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ పంపిణీ సజావుగా జరిగిందని, అక్కడక్కడ సిబ్బందికి పెన్షన్ల పంపిణీలో తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎక్కడ కూడా పెన్షన్ పంపిణీలో డబ్బు అడగరాదన్న ఆదేశాలను కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తదుపరి కొన్ని వార్డుల్లో పింఛన్దారులతో మున్సిపల్ కమిషనర్ నేరుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు అధికారులు విజయ్ భాస్కర్ రాయల్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో దళితులకు దగా

**దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్**

**కనిగిరి స్వర్ణ సాగరం, మార్చి 01:**



దళిత ప్రజలను మోసం చేసే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. శనివారం కనిగిరిలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బిజెపి కలసి కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి దళిత ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. దళితులకు బడ్జెట్లో నిధులు నామమాత్రంగా కేటాయించి చేతులు దులుపుకున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్, భూమి కొనుగోలు పథకం కులాంతర వివాహాలు అంబేద్కర్ విదేశీ విద్య ఒంటి పథకాలకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు. ఎన్నికలకు ముందు 27 పథకాలు పునర్దరిస్తామని ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత దళిత ప్రజలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని అన్నారు.

# ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరమును ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**స్పందన హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా**

**ధర్మవరం స్వర్ణ సాగరం, మార్చి మార్చి 01:**



ధర్మవరం పట్టణములోని సాయిబాబా గుడి దగ్గర స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఈ నెల నాలుగవ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్. బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవలే మా స్పందన ఆసుపత్రిలో నూతనంగా స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగిందని, మొదటి ఉచిత వైద్య శిబిరముగా న్యూరాలజీ వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో మెదడు, వెన్నుపాము, నరముల వైద్య విభాగం, మూర్ఛ వ్యాధి, ఫిట్స్, నరముల వ్యాధి సమస్యలు కలవారు, పార్కి నన్సన్ వ్యాధి, అల్జీమర్స్ వ్యాధి, కాళ్లు చేతులు జోములు, తిమ్మర్లు కలవారు మైగ్రేన్ తలనొప్పితో బాధపడువారు ఈ శిబిరానికి వచ్చి వైద్య చికిత్సలను అందుకోవచ్చునని తెలిపారు. అంతేకాకుండా ఈ సమస్యలు ఉన్నవారికి షుగరు, బిపి, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించబడునని తెలిపారు. ప్రజలు మాకు అత్యంత ప్రీతి పాత్రమైన వారు అని, వారికి అత్యంత విశ్వసనీయమైన సేవలు అందించడం మా సంస్కృతి అని వారు స్పష్టం చేశారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు నేరుగా మా హాస్పిటల్లో సంప్రదించవచ్చునని తెలిపారు.

# ఉచిత అంబులెన్స్ సేవల కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, స్వర్ణ సాగరం, మార్చి 01:**

దర్శి పట్టణం, అద్దంకి రోడ్ లోని శ్రీ పద్మావతి కల్యాణ మండపం పక్కన పేలప్రోలు ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో లిపేదలకు ఉచిత అంబులెన్సు సేవలు ప్రారంభోత్సవ కార్యక్రమం లో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఎంతో ప్రయోజనాన్ని ఇచ్చే అంబులెన్స్ ను అందించే దాతృత్వం అందరికీ ఆదర్శం అని అన్నారు. ఇలాంటి దాతృత్వం గల సంస్థలను, వ్యక్తులను మనం ఈ సందర్భంగా గౌరవించుకోవాలి అని అన్నారు. సంపాదన ధ్యేయంగా ఉన్న ఈ కాలంలో ప్రజల కోసం, తన గ్రామం కోసం, చుట్టూ ఉన్న తన వారి కోసం ఏదో చేయాలన్న ఒక మంచి సంకల్పంతో దర్శి ప్రజలకు ఉచిత అంబులెన్స్ ను అందించిన ట్రస్ట్ అధినేత మంచినేని శ్రీనివాస రావు – మాధవి ఆదర్శంగా నిలిచారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



అభిప్రాయం పడ్డారు. ఇలాంటి వారిని మనం ఆదర్శంగా తీసుకొని వీరికి వెన్నుదన్నుగా మనం అందరం ఉండాలని పిలుపునిచ్చారు. మన కూటమి ప్రభుత్వంలో ప్రజల బాగోగులు కోసం, ప్రజల అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఇలాంటి మంచి కార్యక్రమాలకు చేయూతనిస్తున్నారని, ఇవ్వాలని కోరుకుంటున్నారని ఆమె వివరించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ని మరియు డాక్టర్ కోటిరెడ్డి ని పేలప్రోలు ఛారిటబుల్ ట్రస్ట్ వారు సన్మానించి ప్రారంభోత్సవానికి విచ్చేసి నందుకు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఎస్సై మురళి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, నియోజకవర్గం లో వివిధ హోదాల్లో టిడిపి నాయకులు దారం సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నా, తదితర నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



## కడుపుబ్బ నవ్వించే 'మ్యాడ్ స్క్వేర్'

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్ కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హీరో నార్నే నితిన్ మాట్లాడుతూ "మ్యాడ్- 1కి అద్భుతమైన స్పందన లభించింది. ఈసారి మ్యాడ్-2 దానికి మించి ఉంటుంది. థియేటర్లలో ఎవరూ సీట్లలో కూర్చొని ఉండరు. అంతలా నవ్వుతారు సినిమా చూస్తూ"అని అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "మంచి సినిమా తీశాము. అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాము. రెండు గంటల పాటు మనస్ఫూర్తిగా నవ్వుకోవడానికి ఈ సినిమాకి రండి. స్నేహితులతో కలిసి మా సినిమా చూసి ఎంజాయ్ చేయండి"అని పేర్కొన్నారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ "మ్యాడ్ సినిమాను మీరందరూ చూసి ఎంజాయ్ చేశారు. 'మ్యాడ్ స్క్వేర్' అయితే దానికి పది రెట్లు ఉంటుంది.

## సినిమాలంటే ప్రేమ.. రీఎంట్రీ ఇస్తానంటున్న రంభ!

అందం, అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసిన సీనియర్ హీరోయిన్ రంభ రీఎంట్రీకి రెడీ అవుతోంది. చాలాకాలంగా సినీ ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఆమె ఎట్టకేలకు కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఓ వార్త ఫిల్మ్‌దునియాలో తెగ చక్కర్లు కొడుతోంది. సినిమా అంటే నాకెంతో ప్రేమ. వెండితెరకు తిరిగి రావడానికి ఇదే సరైన సమయం అనిపిస్తోంది. పర్ఫామెన్స్‌కు ప్రాధాన్యత ఉండే పాత్రల్ని ఎంపిక చేసుకోవాలనుకుంటున్నాను. కొత్త తరహా పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించేందుకు ఎదురుచూస్తున్నా.. అని రంభ పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే 2023లోనూ రంభ కమ్‌బ్యాక్ ఇస్తున్నట్లు చెప్పింది. కానీ ఏ సినిమాలోనూ కనిపించనేలేదు. ఈసారైనా ఆమె చెప్పింది నిజమైతే బాగుండంటున్నారు అభిమానులు. మరి ఎలాంటి రోల్‌తో రంభ రీఎంట్రీ ఇస్తుందో చూడాలి!

**రంభ జర్నీ..**

రంభ అసలు పేరు విజయలక్ష్మి. అమృత అనే పేరును స్క్రీన్ నేమ్‌గా మార్చుకుంది. ఆమె నటించిన మొదటి చిత్రం ఆ ఒక్కటి అడక్కు. ఇందులో ఆమె పేరు రంభ. తర్వాతి కాలంలో ఆమె రంభగానే కంటిన్యూ అయిపోయింది. తొలి ముద్దు, బంగారు కుటుంబం, ముద్దుల ప్రియుడు, హిట్లర్, అల్లుడా మజాకా!, బావగారు బాగున్నారా?, బొంబాయి ప్రియుడు, గణేష్, మూడుముక్కలాట.. ఇలా అనేక చిత్రాల్లో నటించింది. కన్నె పిట్టరో కన్ను కొట్టరో.. వంటి ఐటం సాంగ్స్‌లోనూ తళుక్కుమని మెరిసింది. తెలుగుతోపాటు తమిళం, మలయాళ, హిందీ, కన్నడ, బెంగాలీ భాషల్లోనూ అనేక సినిమాలు చేసింది. ఆమె నటించిన చివరి చిత్రం ద ఫిలింస్టార్ (2011లో వచ్చిన మలయాళ మూవీ). 2010లో బిజినెస్‌మెన్ ఇంద్రకుమార్ పద్మనాథన్‌ను పెళ్లి చేసుకుంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు సంతానం. వివాహం తర్వాత సినిమాలకు గుడ్‌బై చెప్పిన ఆమె కెనడాలో సెటిలైంది. కొంతకాలం తర్వాత బుల్లితెరపై తళుక్కుమని మెరిసింది. పలు డ్యాన్స్ రియాలిటీ షోలకు జడ్జిగా వ్యవహరించింది.





## నేనే అత్యధిక సినిమాలు చేశాను

ఎన్నో అడ్డంకులు అవహేళనలు ఎదుర్కొని తాను ఈ స్థాయికి వచ్చానని హాస్యనటుడు బ్రహ్మానందం తెలిపారు. తనకు మా నాన్న నేర్పిన మంచి మాటలు, మంచి పద్ధతులతో వచ్చాను కాబట్టి ఇవాళ ఒక పద్మశ్రీ, ఒక డాక్టరేట్, ఒక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీతగా మీ ముందు ఉన్నానని వివరించారు. వరంగల్ నగరంలోని నిట్ లో స్ప్రింగ్ స్ప్రీ 2025 జరిగిన మహోత్సవం కార్యక్రమంలో హాస్యనటుడు బ్రహ్మానందం ప్రసంగించారు. బ్రహ్మానందం హాలో అనగానే విద్యార్థులు కేరింతలతో హోరెత్తించారు. విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు ఎదురైన మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తాను కాలేజీలో లెక్చరర్ గా పని చేశానని, లక్ష్యం పెట్టుకున్న సాధించేటపప్పుడు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలని సూచించారు. కృషి, పట్టుదలతోనే తాను ఈ స్థాయికి వచ్చానని, జీవితంలో ఎక్కడా రాజీపడకుండా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. 'నా అన్ని అత్యధిక సినిమాలు చేసినవాడు ఈ ప్రపంచంలోనే ఎవడూ లేదు' అని బ్రహ్మానందం పేర్కొన్నారు.



## అల్లుఅర్జున్ కొత్త సినిమా ఎందుకు లేటు

పుష్ప 2 ది రూల్ విడుదలై మూడు నెలలు గడిచిపోయింది. ఇకపై వేగంగా సినిమాలు చేస్తానని చెప్పిన అల్లు అర్జున్ స్టేట్ మెంట్ కి భిన్నంగా ఇప్పటిదాకా కొత్త ప్రాజెక్టు స్టార్ట్ కాలేదు. నిన్న మ్యాడ్ స్క్వేర్ మీడియా మీట్ లో నిర్మాత నాగవంశీ 2025 ద్వితీయార్థంలో బన్నీ త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్యాన్ ఇండియా మూవీ మొదలవ్వొచ్చని చూచాయగా చెప్పారు తప్పించి కాన్ఫిడెంట్ గా అనలేదు. అంటే స్క్రిప్ట్, ప్రీ ప్రొడక్షన్ కి మరింత ఎక్కువ సమయం పడుతుందని క్లారిటీ ఇచ్చినట్టే. దీనికన్నా ముందు కోలీవుడ్ దర్శకుడు అట్లీతో ఐకాన్ స్టార్ ఓ భారీ చిత్రాన్ని లాక్ చేసుకున్న సంగతి నెల రోజుల నుంచి చక్కర్లు కొడుతూనే ఉంది. కానీ అఫీషియల్ అనౌన్స్ మెంట్ రాలేదు. ఎందుకు లేటవుతోందనే దాని మీద అంతర్గత వర్గాల నుంచి కొంత సమాచారం అందుతోంది. అట్లీ బన్నీ కాంబోని గీత ఆర్ట్స్ %-% సన్ పిక్చర్స్ కలిసి నిర్మించాలనేది ప్రాథమికంగా జరిగిన ఒప్పందం. అయితే హీరో (150) , దర్శకుడు (100) ఇతర తారాగణం రెమ్యునరేషన్లకే మూడు వందల కోట్లకు పైనే ఖర్చవుతుందనే లెక్క నిర్మాణ సంస్థలకు షాక్ కి గురి చేసిందట. ఇది కాకుండా ప్రొడక్షన్ కు ఎంత లేదన్నా రెండు వందల కోట్లు పక్కన పెట్టాల్సి ఉంటుంది. అంటే మొత్తం ప్రాజెక్టు ఖరీదు మొదటి స్టేజిలోనే అయిదు వందల మార్కు దాటేసింది. ఇక్కడే వచ్చింది మెలిక. పుష్ప 1800 కోట్లు వసూలు చేసింది కాబట్టి అయిదారు వందలు పెడితే సులభంగా వర్కౌట్ అవుతుందని బయటి వాళ్లకు అనిపించవచ్చు. కానీ పుష్పకు అల్లు అర్జున్ ఇమేజ్ తో సమానంగా పుష్ప బ్రాండ్ బిజినెస్, ఓపెనింగ్స్ తీసుకొచ్చింది.

## ఒక్క ఏడాదిలోనే 8 బ్లాక్ బస్టర్ సినిమాలు ఇచ్చిన హీరోయిన్



సినీరంగంలో ఎవరైనా ఎప్పుడు విజయం సాధిస్తారో చెప్పలేము. కొన్నేళ్లు కష్టపడిన పనిచేసినప్పటికీ అదృష్టం కలిసిరాని తారలు చాలా మంది ఉన్నారు. మరికొందరు మాత్రం మొదటి సినిమాతోనే పాపులర్ అయినవారు ఉన్నారు. కానీ ఫస్ట్ మూవీ సక్సెస్ అయినప్పటికీ ఆ తర్వాత అదే క్రేజ్ కంటిన్యూ చేసేవాళ్లు చాలా తక్కువ ఉన్నారు. కానీ ఈ హీరోయిన్ గురించి మీకు తెలుసా.. ? ఒక్క ఏడాదిలోనే ఏకంగా 8 బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలను అందించింది. ఇప్పటికీ ఆమె పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ ఉన్న హీరోయిన్. ప్రస్తుతం ఆమె వయసు 52 సంవత్సరాలు. ఇప్పటికీ ఇండస్ట్రీలో వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఆమె మరెవరో కాదండి.. సీనియర్ హీరోయిన్ రవీనా టాండన్. 1994లో బాక్సాఫీస్ ను ఏలింది చెప్పుకోవచ్చు. రవీనా టాండన్ మొదటి చిత్రం 'పథర్ కే ఫూల్'. ఈ సూపర్ హిట్ చిత్రం ద్వారా పాపులర్ అయ్యింది. ఆ తర్వాత 1994లో మోహ్రా సినిమాలో కనిపించింది. అక్షయ్ కుమార్, సునీల్ శెట్టి, నసీరుద్దీన్ షా కూడా ఈ చిత్రంలో నటించారు. గోవింద నుండి అక్షయ్ వరకు సినీరంగంలోని స్టార్స్ అందరి సరసన నటించింది. నటి రవీనా టాండన్ నటించిన 8 చిత్రాలు ఒక సంవత్సరంలో భారీ వసూళ్లు సాధించాయి. 1995లో రవీనా, షారుఖ్ కలిసి జమానా దీవానా అనే సినిమాలో నటించారు. యష్ చోప్రా షారుఖ్, రవీనాలను డర్ చిత్రంలో నటించాలని అనుకున్నాడు. కానీ ఈ సినిమా కోసం నటి రవీనాకు ఆ దుస్తులు నచ్చలేదని చెబుతున్నారు. దీని తరువాత, నటి జూహి చావ్లా ఆ పాత్రను పోషించింది. నివేదికల ప్రకారం ఆమె ఆస్తులు రూ.166 కోట్లు. 2004లో ఆమె నిర్మాత అనిల్ తడానీని వివాహం చేసుకుంది. ప్రశాంత్ నీల్, యష్ కాంబోలో వచ్చిన కేజీఎఫ్ 2 చిత్రంలోనూ కనిపించింది రవీనా.